గురుకులంలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ- కౌడిపల్లి

మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకులంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాల మహిళా ఉపాధ్యాయినీలు వివిధ రకాల రంగుల పూలతో బతుకమ్మను పేర్చి, బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యం చేశారు. అనంతరం ప్రిన్సిపల్ ఫణి కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు, వివిధ తరగతుల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయినిలు బతుకమ్మ నృత్యాలలో పాల్గొన్నారు. మంగళవారం నుంచి పాఠశాల, కళాశాలకు దసరా సెలవుల సందర్భం గా చివరి పనిదినం కావడంతో..విద్యాసంస్థలో అందరూ కలిసి బతుకమ్మ పాటలు, విద్యార్థుల కేరింతలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి గ్రామానికి చెందిన పలువురు పెద్దలు రావటం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫణి కుమార్, వైస్ ప్రిన్సిపల్ నరసింహ జూనియర్ వైస్ ప్రిన్సిపల్ భవానితోపాటు కళాశాల పాఠశాల మహిళ ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయ అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 01 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దడమే లక్ష్యం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారాన్ని ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని 12, 13, 14వ వార్డుల్లో రూ.50 లక్షల మున్సిపాల్టీ సాధారణ నిధులతో నిర్మిస్తు న్న సీసీరోడ్ల పనులకు కొబ్బరికా యలు కొట్టి సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లా డుతూ.. మున్సిపాల్టీ అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అంతిరె డ్డిగారి అనిల్ కుమా ర్‌రెడ్డి, కౌన్సిలర్ వి.వేణుపాల్ రెడ్డి, ఏఈ కిష్టయ్య మాజీ ఎంపీటీసీ రత్నం, మాజీ వార్డ్ మెంబర్ కృష్ణ, కాంట్రాక్టర్, శ్రీనివాస్ రెడ్డి, భారత్ చారి, యాదయ్య ఇబ్రహీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా ఆగేనా సాగేనా..!



- అవుటర్ లోపే కూల్చివేతలన్న సీఎం
- సంగారెడ్డి నియోజకవర్గంలో కూల్చివేతలొద్దన్న జగ్గారెడ్డి
- అన్ని చెర్వుల్ని సర్వే చేస్తున్న హైడ్రా, ఐబీ అధికారులు
- ఎప్పటి నుంచో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో కట్టడాలు
- గుడ్డిగా అనుమతులిచ్చిన ప్రభుత్వ శాఖలు
- కూల్చివేతలతో బాధితుల్లో భయాందోళన

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చెర్వుల్ని సంరక్షించడం కోసం ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) సంగారెడ్డి జిల్లాలో ఆగేనా..? సాగేనా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాంతాల్లో హైడ్రా కూల్చివేతలకు పాల్పడడంతో భయాందోళన నెలకొంది. కూల్చివేతలు మరింత విస్తరిస్తాయనే చర్చ ఉంది. హైదరాబాద్ అవుట్ రింగ్ రోడ్డు లోపులే హైడ్రా దాడులు కొనసాగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి మొదట్లో చెప్పారు. అయితే పిర్యాదులు పెరగడంతో జిల్లాలకు కూడా విస్తరించింది. పటాన్‌చెరు, సంగారెడ్డి నియోజకవర్గాలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. కొండాపూర్ మండలంలోని పెద్దాపూర్ చెర్వులో బహుళ అంతస్తుల భవనాన్ని హైడ్రా బాంబులు పెట్టి కూల్చేసింది. దీంతో సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలో హైడ్రా కూల్చివేతలకు పాల్పడవద్దంటూ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కమిషనర్ రంగనాథ్‌కు విజ్ఞప్తి చేయడంతో హైడ్రా అవుటర్ అవతలే ఆగిపోతుందా..? ఇవతల కూడా కొనసాగుతుందా అనే డైలమా నెలకొంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో 1769 చెర్వులున్నాయి. వీటిల్లో ఇప్పటి వరకు గుర్తించి ప్రకారం 463 వరకు ఆక్రమణలకు గురైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్, ఆందోల్-జోగిపేట ప్రాంతాల్లో చెర్వులు, కుంటలు కబ్జా చేసి వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, పరిశ్రమలు నిర్మించిన పరిస్థితి ఉంది. నారాయణఖేడ్ ప్రాంతంలో కాల్వలు, కుంటలు కాజేశారు. ఇలా ప్రతి ప్రాంతంలోనూ చెర్వులు, కుంటల ఆనవాళ్లు లేకుండా పోయాయి. ఇరిగేషన్, రెవెన్యూ రికార్డుల్లోని వివరాలు ప్రస్తుత వాస్తవ పరిస్థితిని చూస్తే పట్టణాల్లోని చెర్వులు, కుంటలు 50 శాతం వరకు అక్రమ నిర్మాణాలతో నిండిపోయాయి.

హైడ్రాతో అడల్

ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేయడం, వెనువెంటనే అమీన్‌పూర్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలోని కట్టడాలను కూల్చివేయడంతో సంగారెడ్డి జిల్లాలో బాధితులంతా అడలెత్తిపోయారు. అమీన్‌పూర్ పెద్దాపూర్ చెర్వు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో బహుళ అంతస్తుల మేడలు, వాణిజ్య సముదాయాలు నిర్మించారు. వీటిని సర్వే చేసిన హైడ్రా అధికారులు, రెవెన్యూ, ఇగిరేషన్, పోలీస్ శాఖలు సమన్వయంతో కూల్చివేతలకు దిగారు. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఐదారు కూల్చివేతలు జరిగాయి. అక్రమ నిర్మాణాలు చేసిన వ్యక్తులు ఎంత గోల చేసిన హైడ్రా పట్టించుకోలేదు. అటు నుంచి అవుటర్ రింగ్ రోడ్డు దాటి సంగారెడ్డి నియోజకవర్గంలోని చెర్వులపై దృష్టి సారించారు. కొండాపూర్ మండలంలోని పెద్దాపూర్ చెర్వు ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన బహుళ అంతస్తుల భవనాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హైడ్రా అధికారులు బాంబులు పెట్టి పేల్చేశారు. దీంతో సంగారెడ్డి నియోజకవర్గమే కాకుండా ఆందోల్-జోగిపేట, జహీరాబాద్ నియోజకవర్గంలోనూ వనుకు పుట్టింది. సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట, హత్నూర, జోగిపేట, జహీరాబాద్, తెల్లాపూర్ ప్రాంతాల్లోనూ కల్చివేతలు కొనసాగుతాయనే ప్రచారం జోరందుకుంది. ఎప్పుడో కొందరు చెర్వు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయించారు. దీంతో మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొని ఇళ్లు నిర్మించుకున్నారు. వీరంతా కూడా తమ ఇళ్లను కూల్చితే వీధిన పడతామనే భయంతో వనకిపోయారు.


అవుటర్ దాటి రావొద్దన్న జగ్గారెడ్డి

హైదరాబాద్, అవుటర్ రింగ్ రోడ్డు లోపలి వరకే హైడ్రా పరిధి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ప్రకటించారు. అదే విషయాన్ని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి గుర్తు చేస్తూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా కూల్చివేతలు అవుటర్ రోడ్డు దాటి జరగొద్దంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి నియోజకవర్గం అవుటర్ రింగ్ రోడ్డు అవతల ఉన్నందున హైడ్రా అధికారులు అటు వైపు వెళ్లకూడదంటూ ఆయన సుతిమెత్తగానే చురకంటించారు. అంటే అవుటర్ రింగ్ రోడ్డు దాటాక కంది, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట మండలాలున్నాయి. తన నియోజకవర్గం పరిధిలో ఉన్న చెర్వులు, కుంటల్లోని ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టాడాల్ని కూల్చి వేయాల్సి వస్తే మందస్తుగా నోటీసులిచ్చి నష్టపరిహారం ఏర్పాటు చేశాక చూద్దామని ఆయన హైడ్రాకు సూచించారు. సంగారెడ్డి పట్టణంలో రాజంపేట ఎర్రకుంట 11.32 ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. 40 ఎకరాల ఆయకట్టు ఉండేది. ఇప్పుడది ఆనవాళ్లు లేకుండా పోయింది. దూద్‌బాయి చెర్వు సైతం 44.3 ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. ఈ చెర్వు పరిధిలోనూ అక్రమ నిర్మాణాలు వెలిశాయి. మహబూబ్ సాగర్ చెర్వు 580 ఎకరాల విస్తీర్ణం ఉండేది. సగం వరకు ఆక్రమణకు గురైంది. వందల సంఖ్యల్లో ఇళ్లు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు నిర్మించారు. కంది మండలంలోని చెర్వుల్లో 70 శాతం కట్టడాలు వెలిశాయి. కొండాపూర్ మండలంలోని పెద్దాపూర్ ఏరియాలో అనేక నిర్మాణాలు వెలిశాయి. సదాశివపేట పట్టణంలోని కుంటనే వెంచర్ చేసి ప్లాట్లు విక్రయించారు. ఆ కాలనీలో స్థానిక ఎమ్మెల్యేతో పాటు పోటీ చేసిన వ్యక్తి ఇళ్లు సైతం అక్కడే ఉన్నాయి. అలాగే చుట్టు పక్కల అనేక వెంచర్లు వెలిశాయి. కూల్చివేతలు జరిగితే నష్టపోతామని బావించిన కొందరు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని కలిశారు. హైడ్రా అవుటర్ దాటి రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అమీన్‌పూర్ కూల్చివేతలపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు కూడా బాధితులకు ఊరట నిచ్చేలా ఉన్నాయి.

చెర్వుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ సరిహద్దుల నిర్ధారణ

సంగారెడ్డి జిల్లాలోని చెర్వులు, కుంటలకు సంబంధించి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ సరిహద్దుల్ని నిర్ధారిస్తున్నారు. ఐబీ, రెవెన్యూ రికార్డుల ప్రకారం ఏఏ చెర్వుకుంటలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి..? ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ఎంత వరకు ఉన్నది అనేది నిర్ధారించేందుకు సర్వే చేస్తున్నారు. ఇప్పటికే పటాన్‌చెరు, సంగారెడ్డి నియోజకవర్గాల్లోని చెర్వులు, కుంటల సర్వే పూర్తి చేసిన అధికారులు నివేదికను ప్రభుత్వానికి ఇచ్చారు. జగ్గారెడ్డి కోరిన మేరకు హైడ్రా సంగారెడ్డి నియోజకవర్గంలో వేలు పెట్టకూడదంటే సీఎం స్థాయిలో ఆదేశాలు వస్తే తప్ప హైడ్రా చర్యలు యదావిధిగా కొనసాగుతాయని కొందరు అధికారులు పేర్కొంటున్నారు. సరిహద్దులు నిర్ధారించడమే కాకుండా ఇక నుంచి ఆక్రమణలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని ఐబీ ఎస్ఈ యేషయ్య తెలిపారు.

రాక్‌వూల్‌లో యాజమాన్యం మొండి వైఖరి వీడాలి



నవతెలంగాణ-కోహీర్

8 నెలలు గడుస్తున్నా వేతన ఒప్పందం పూర్తి చేయకుండా రాక్‌వూల్ పరిశ్రమ యాజమాన్యం మొండిగా వ్యవ హరిస్తున్నదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు రెండ్రో జుల నుంచి డిమాండ్స్ బ్యాడ్జలతో కూడి న నల్ల రిబ్బన్లను ధరించి గేట్ వద్ద నిరసన చేపట్టి.. అనంతరం డ్యూటీలు చేస్తు న్నారు. రాక్‌వూల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ.. యాజమాన్యం తన వైఖరి మార్చుకోవాలని లేనిపక్షంలో ఆందోళ నలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో కార్మికులు శివరామరా వు, మంజూరు, పీరప్ప, లతీఫ్, శ్రీకాంత్, నారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు


హెచ్‌ఎంకు ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం



నవతెలంగాణ-న్యాల్‌కల్

కల్‌బేమల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బాలయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎంఈఓ, బంధుమిత్రులు, తోటి ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మారుతి రాథోడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని అన్నారు. చేసిన సేవలు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజిరెడ్డి, చంద్రకాంత్‌రావు, పాండయ్య ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-జహీరాబాద్

అల్లీపూర్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం చేపట్టిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నం టాయి. ప్రతీయేడు లాగే.. ఈ సారి కూడా దసరా పండగను పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల చైర్మెన్ వెతిరి అశోక్ రెడ్డి అన్నారు. అధ్యాపకులు, విద్యార్థినులు సంప్రదాయ వేషా ధారణ ధరించి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పెట్టి, భక్తి శ్రద్ధలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడారు. ప్రిన్సిపల్ దినేష్, వైస్ ప్రిన్సిపల్ గాజుల లక్ష్మీ అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎంఈఓకు ఘన సన్మానం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ మరియు ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన పీపీ రాథోడ్‌ను శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. విద్యా వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు క్రీడలు, ఇతర నైపుణ్యాల పట్ల రాణించేందుకు నూతన ఎంఈఓ కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఆలయ నిర్మాణానికి సహకరించాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయం ఎదుట కడీలు వెలిశాయని.. మరోసారి అక్కడ సర్వే నిర్వహించి నిర్మాణంలో ఉన్న శివాల యానికి సహకరించాలని గ్రామస్తులు, ఆలయ కమిటీ భక్త బృందం తహసీల్దార్ బిక్షపతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాపరెడ్డి,నరేష్, పుట్టి భాస్కర్, దోమడుగు రమేష్, శ్రీనివాస్, యనగండ్ల నరేందర్, జీతాచారి, విష్ణుమూర్తి, ప్రవీణ్ ప్రభాకర్ నీలం నర్సింలు, నరసింహారెడ్డి బృందం పాల్గొన్నారు.

సహకార సంఘానికి రూ.4.60 కోట్ల రుణమాఫీ




సహకార సంఘం అధ్యక్షుడు తిరుమల అనంతరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక మహాజన సభను సోమవారం సంఘ అధ్యక్షుడు తిరుమల అనంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాహన అధికారి ఎక్కాల సిద్దయ్య సంఘ సభ్యులకు అర్థ వార్షిక 2024- 2025 నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పిఏసీఎస్ అధ్యక్షుడు సంఘ సభ్యులను ఉద్దేశించి అనంతరెడ్డి మాట్లాడారు. సహకార సంఘంలో వెయ్యి 76 మందికి రుణమాఫీ జరిగిందన్నారు. మొత్తం రైతులకు రూ.4 కోట్ల 60 లక్షలు రుణమాఫీ కాగా మళ్లీ రైతులకు వడ్డీ కలుపుకొని 6 కోట్ల రూపాయలు రైతులకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం సహకార సంఘం లాభాల్లో నడుస్తుందన్నారు. ఈ సంవత్సరం 94 లక్షల రూపాయలు లాభం గడిచిందన్నారు. గతంలో సహకార సంఘం 3 కోట్ల 90 లక్షలు లాస్ లో నడిచిందని మరోసారి గుర్తు చేశారు. అప్పట్లో సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి అప్పులు చేసేవారమన్నారు. ఇప్పుడు దినదినాభివృద్ధితో ముందుకు దూసుకుపోతున్నామన్నారు. ప్రతి సంవత్సరం లాభాల బాటలో నడుస్తూ 2023- 24 సంవత్సరానికి 2 కోట్ల 6 లక్షలతో కమర్షియల్ బ్యాంకుల కన్నా లాభాల బాటలో నడుస్తుందన్నారు. జిల్లాలో సీబీ క్లాస్ నుంచి ఏబీ క్లాస్ వరకు వెల్దుర్తి సహకార సంఘం అభివృద్ధి చెందిందన్నారు. సంఘం సభ్యుల సిబ్బంది రైతుల సహకారంతో సహకార సంఘం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. సంఘంలో 4000 పైచిలుకు సభ్యులు ఉన్నారని, అందులో 1700 మంది రుణాలు పొందిన వారు ఉండగా మిగతా సభ్యులు సంఘ సభ్యులుగా ఉన్నారన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సాంకేతిక లోపాలున్న రైతులు 150 మంది ఉన్నారని వారికి కూడా నెలాఖరులోగా రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. 2 లక్షల పైన ఉన్న రైతులు 200 మంది ఉన్నారని వారికి కూడా ప్రభుత్వం త్వరలోనే 2 లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కృష్ణ గౌడ్, ఊదండపురం నరసింహులు. కాసాల పోతిరెడ్డి. నరసింహారెడ్డి, రాపర్తి అమృత, అశోక్ రెడ్డి, సహకార సంఘం సిబ్బంది సీఈవో సిద్దయ్య పాల్గొన్నారు.

అతివేగమే ప్రాణం తీసింది



నవతెలంగాణ-వెల్దుర్తి

రోజువారి లాగే పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి తిరిగి ద్విచక్రవాహనంపై అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని తీవ్ర గాయాల పాలై అంతలోనే ప్రాణాలు విడిచిన సంఘటన మండల పరిధి అందువలపల్లి మానేపల్లి గ్రామ శివారుల మధ్య చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాకు చెందిన కట్ల రమేష్ (35) బతుకుదెరువు కోసం మానేపల్లి గ్రామానికి వచ్చి మేస్త్రి పని చేస్తు జీవించేవాడు. సోమవారం రోజువారిలాగే అందుగులపల్లి గ్రామంలో తాపీ మేస్త్రి పనిచేసి సాయంత్రం ద్విచక్ర వాహనంపై మానేపల్లికి అతివేగంగా వస్తున్న క్రమంలో అదుపుతప్పి రోడ్డు కింది వైపు ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య పిల్లలు ముంబైలో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడానికి కృషి చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి





జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం నర్సింహులు

నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం నర్సింహులు డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం నర్సింలు, జిల్లా అధ్యక్షురాలు ఎంలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు కే.కనకవ్వల ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా వైద్యరంగంలో ముందుండి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకపోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, యాక్సిడెంట్, సహజ మరణం పొందిన ఆశా కుటుంబాలకు రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్ ఇవ్వాలన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు విధులకు హాజరు కామని స్పష్టం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేశారు.

ఈ క్రషర్లు మాకొద్దు..




కలెక్టర్, గనుల విభాగం ఏడికి గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-జిన్నారం

మండంలోని మాదారంలో గల క్రషర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. వెంటనే వాటిని తొలగించాలని కోరుతూ గ్రామస్తులు మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, గనుల విభాగం ఏడికి సోమవారం వినతి పత్రాలు అందజే శారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. క్షస్టర్ల విచ్చలవిడి బ్లాస్టింగుల వల్ల ప్రకృతి సంపద విధ్వంసం అవడంతోపాటు ప్రజారోగ్యం దెబ్బతింటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కంకర క్రషర్ల విచ్చలవిడి బ్లాస్టింగుల నేపథ్యంలో గ్రామంలోని అమరవీరుల స్థూపానికి సంబంధించిన ఓ ఫలక ఇటీవలే ఊడి పడిందన్నారు. ఈ క్రషర్‌లను వెం టనే రద్దుచేసి మెడికల్ డివైజ్ లాంటి పరిశ్రమను ఏర్పాటు చేయాలని అధికార యంత్రంగానికి విజ్ఞప్తి చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ మాదారం గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

సింగూరుకు కొనసాగుతున్న వరద



దిగువకు కొనసాగుతున్న నీటి విడుదల

నవతెలంగాణ-పుల్కల్

కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భారీగా వరద నీరు సింగూరుకు వచ్చి చేరుతూనే ఉన్నది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం29.917. టీఎంసీలు కాగా ప్రస్తుతం 29.887 టీఎంసీల నీరు ఉన్నది.ఎగువ భాగం నుండి ప్రాజెక్టులోకి 9.865 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నీరు వస్తుండడంతో.. ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు 11వ నెంబర్ గేటును సోమవారం మధ్యాహ్నం సుమారు రెండు మీటర్ల మేరకు పైకి లేపి.13.557 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్టు ప్రాజెక్టు ఏఈ మహిపాల్ రెడ్డి తెలిపారు. అలాగే ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి (జెన్కో పవర్ హౌస్) సుమారు 2.817 క్యూసె క్కుల నీటిని వదులుతున్నామని.. దాంతో ఆ నీటితో విద్యుత్ ఉత్పత్తి కూడా జరుగుతున్నదన్నారు. మరోపక్క రెండ్రో జులుగా కురుస్తున్న భారీ వర్షానికి ప్రాజెక్టులోకి ఇంకా వరద పెరిగే అవకాశం ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కాగా దిగువనున్న మంజీరా పరివాహక ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా మత్స్యకారులు, పశుకాపరులు, గొర్ర కాపరులు మంజీరా నది వైపు వెళ్లకుండా.. గ్రామాల్లో డండోరా వేయించాలని కార్యదర్శులకు సూచించారు.


ఇసుకను తరలించే ట్రాక్టర్‌లను సీజ్ చేయాలి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలో పుష్పల వాగు, పసుపులేరు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోరారు. పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం సమావేశ మందిరంలో పురపాలక సంఘ అధ్యక్షుడు చంద్రపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మెదక్ తహసీల్దార్ లక్ష్మన్ బాబు హాజరయ్యారు. మెదక్ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న భూ సమస్యలను చర్చించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే వేసవి కాలంలో మెదక్ పట్టణంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతుందని చైర్మన్ తెలిపారు. ముఖ్యంగా మెదక్ పట్టణంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని పుష్కలంగా వర్షాలు పడి వాగులు, వంకలు, చెరువులు నిండుకుండలా మారినా మెదక్ పట్టణంలో మాత్రం త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇప్పుడే ఇలాగా ఉంటే రాబోయే కాలంలో నీటి ఎద్దడి ఏ విధంగా ఉంటుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ దృష్ట్యా మెదక్ పట్టణంలోని బతుకమ్మలు వేసే చెరువులు, కుంటల వద్ద విద్యుత్ దీపాలు, పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మేడి కళ్యాణి చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్‌లు, కోఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిడకన్నే సర్వేలో ఉద్రిక్తత



సర్వే చేయాలని కొందరు.. చేయొద్దని ఇంకొందరు

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని బిడకన్నే గ్రామంలో సోమవారం చేపట్టిన భూ సర్వే ఉద్రిక్తతకు దారి తీసింది. సర్వే చేపట్టాలని కొందరు.. చేపటొద్దని ఇంకొందరు అనడంతో కాసేపు తీవ్ర వాగ్వివాదం నడిచింది. చివరికి ఓటింగ్ నిర్వహించి.. మెజార్టీకి అనుగుణంగా సర్వే చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తహసీల్దార్ తిరుమలరావు సోమవారం రోజున బీడకన్య గ్రామంలో రైతులతో పంచాయతీ ఆవరణలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సమస్యలను పరిష్కరించేందుకే తాము గ్రామ శివారులోని 42, 56, 89, 101, 106 సర్వే నెంబర్ల వారిగా సర్వేను చేపడుతున్నామన్నారు. అందుకు గ్రామస్తులంతా వారి పొజిషన్లో ఉండి సర్వేయర్లకు సహకరించాలని కోరారు. అయితే ఇప్పటికే గత 20 ఏండ్ల నుంచి పట్టాపాస్ పుస్తకాలు రాక రైతుబంధు, బ్యాంకు రుణాలు పొందలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని.. పాసు పుస్తకాలు రాని వారి సమస్యలను పరిష్కరించకుండా గ్రామ రైతులందరి పైన ఈ సమస్యను మోపడం సరికాదన్నారు. గ్రామంలో కొందరు దాన్ని రాజకీయం చేస్తున్నారని రైతులు ఆరోపించారు.

ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు

- చంద్రన్న, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

గ్రామంలో ఇప్పటికే దాదాపు కాస్తు, కబ్జాకు ఉన్న వారికి పట్టా పాసు పుస్తకాలు అందాయి. ఎవరికైతే పట్టా పాస్ పుస్తకాలు రాలేవో అలాంటి రైతుల సమస్యలను మాత్రమే పరిష్కరించకుండా గ్రామం మొత్తం సమస్యను సృష్టించడం సరికాదు. రానటువంటి వారికి సర్వే నిర్వహించి పాసు పుస్తకాలు అందజేయాలి. కొందరి సమస్యను అందరి సమస్యగా మార్చకుండా సమస్యను పరిష్కరించాలి.

ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-కొండాపూర్

ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సీపీఐ(ఎం) కొండాపూర్ మండల ఏడో మహాసభ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ఎర్రజెండాను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ అగ్రనేత కామ్రేడ్ సీతారాం ఏచూరి ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నదన్నారు. ప్రభుత్వంపై వస్తున్న అసంతృప్తిని కప్పిపుచ్చడానికి మతోన్మాద ఎజెండాను అమలు చేస్తున్నదన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలపై దాడి చేస్తున్నదని.. వాటిని ప్రజలు ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. పేదల భూములు గుంజుకొని పెద్దలకు అప్పచెబుతున్నారన్నారు. పేదలకు భూములు పంచింది.. ఇళ్ల స్థలాల కోసం పోరాడింది కమ్యూనిస్టుల ఎర్రజెండానే అన్నారు. సభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం నరసింహులు, మండల కార్యదర్శి రాజయ్య, నాయకులు బాబురావు, నరసింహారెడ్డి, ఆసిఫ్ అలీ, మహిపాల్‌రెడ్డి, ప్రవీణ్, అమ్ము తమ్ము నాయకులు వెంకటేష్, అంజయ్య, శ్రీనివాస్, మధు, అనిల్, సంజీవులు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత సామాజిక వర్గానికి అండగా ఉంటా



మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

నవతెలంగాణ -పాపన్నపేట

మాదిగ, మాదిగ ఉప కులాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, వారిని తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు వెల్లడించారు, పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుడు అల్లారం రత్నయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మాదిగ రిజర్వేషన్ల కోసం మాదిగలు పోరాడుతున్నారని, ఇటీవల సుప్రీంకోర్టు మాదిగ రిజర్వేషన్లను ఆయా రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించిందని, దీన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లారం రత్నయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు తమకు అండగా ఉంటే తాము వారి వెంట ఎల్లవేళలా ఉంటామని వెల్లడించారు. మాదిగ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయడానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తమ వంతు కృషి చేయాల్సిందిగా ఆయన కోరారు.

అల్లారంకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలి

ఎల్లవేళలా కుల మతాలకతీతంగా దళిత వర్గాలను అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అల్లారం రత్నయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని, సమావేశానికి హాజరైన దళిత నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు విజ్ఞాపన పత్రం అందజేశారు. పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ అయిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ, కుల మతాలకతీతంగా బీదల పెన్నిధిగా పేరుగాంచిన రత్నయ్య కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చి ఆయనకు సరియైనన్యాయం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి త్యార్ల రమేష్, దళిత సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-మెదక్ టౌన్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శాసనసభ్యులు డాక్టర్ రోహిత్ రావు పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సమస్యలను తాను వెంటనే పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు.

ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు రామచంద్రాపురం, భారతినగర్ కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ రెడ్డిలు కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామచంద్రాపురం డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం కార్పొరేటర్ పుష్ప నగేష్.. రామచంద్రాపురంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ కుమార్ గౌడ్, మండల విద్యాధికారి రాథోడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నష్టపరిహారం పంపిణీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్‌తో మృతి చెందిన నల్లా సాయికుమార్ కుటుంబానికి విద్యుత్‌శాఖ తరఫున మంజూరైన ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కుని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమవారం అందచేశారు. అలాగే గుమ్మడిదల మండలం అన్నారం, జిన్నారం మండలం లక్ష్మీపతిగూడెం గ్రామాల్లో ఇద్దరు రైతులకు చెందిన రెండు బర్రెలు విద్యుద్ఘాతంతో మృత్యువాత పడగా.. రూ.40 వేల చొప్పున మొత్తం రూ.80 వేల నష్ట పరిహారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ మాజీ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, షేక్ హుస్సేన్, విద్యుత్ శాఖ ఏడిలు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, ఏఈలు రాజు, అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



నవతెలంగాణ-సంగారెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపా రు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేని ది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీ టింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. ఇందుకు జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు సహకరించాన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి భౌతికకాయానికి ఎమ్మెల్యే నివాళ్లు



నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని రాజినెల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు సోమవారం రోజున మృతుని నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రామకృష్ణ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ సంజీవ్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మెన్ భర్త ముత్యాల చందు మృతి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మెన్ ముత్యాల లావణ్య భర్త, జై భవాని జ్యూలర్స్ యజమాని ముత్యాల చందు సోమవారం మృతి చెందారు. కాగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. గతకొన్ని రోజులుగా అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఇటీవలే ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్లు ఆయన్ను పరామర్శించి.. ఆరోగ్యంగా రావాలని ఆకాంక్షించారు. కానీ పరిస్థితి విషమించి ఆయన మృతిచెందారు. జహీరాబాద్ పట్టణంలోని హిందూ స్మశానవాటికలో మంగళవారం మధ్యాహ్నం అంత్యక్రియలు ఉంటాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

రాళ్లకత్వ గణేష్‌కు భారతసేవా రత్న అవార్డు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామానికి చెందిన నీరుడి గణేష్‌ను భారతసేవా రత్న అవార్డు వరించింది. హైదరాబాదులో స్ఫూర్తి ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల నేపథ్యంలో సదరు సంస్థ డాక్టర్ ఆకుల రమేష్ బృందం నేతృత్వంలో అవార్డు రావడం ఆనందంగా ఉందని గణేస్ తెలిపారు.

న్యాల్కల్ ప్రజావాణిలో ఒకటే దరఖాస్తు



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో పింఛన్‌కు సంబంధించి ఒక్కటే దరఖాస్తు అందినట్టు తహసీల్దార్ భూపాల్ తెలిపారు. కాగా ఈ ప్రజావాణిలో రెవెన్యూ, విద్యుత్తు, విద్యాశాఖ, ఎంపీపీ, పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

పదోన్నతిపై వెళ్తున్న హెచ్‌ఎంకు ఘన సన్మానం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి పదోన్నతిపై శంశోల్లాపూర్ పాఠశాలకు వెళ్లారు. దాంతో మిర్జాపూర్ పాఠశాలలో ఆమెకు సోమవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, తోటి ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, సొసైటీ చైర్మన్ జగనాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాండయ్య, హరిణిత, విద్యార్థులున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ నమోదు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు ఓటర్ నమోదు ప్రారంభమైందని న్యాల్‌కల్ తహసీల్దార్ భూపాల్ తెలిపారు. 6 -11 -2024 ఓటర్ నమోదుకు చివరి తేదీ అని.. ఆలోపు తాసిల్దార్ ఆఫీస్‌లో గానీ, ఆన్‌లైన్‌లో గానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులుగా బస్వారాజు పాటిల్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నారాయణఖేడ్ డివిజన్‌కు సంబంధించిన ముత్యం బస్వారాజు పాటిల్ ఎన్నిక అయ్యారు. నూతన జిల్లా కమిటీలో నారాయణ ఖేడ్ డివిజన్ నుంచి జిల్లా కోశాధికారిగా బుక్క ఇస్మాయిల్, జిల్లా సహాయ కార్యదర్శిగా ప్రకాష్‌రావు, జిల్లా కమిటీ సభ్యులుగా శంకర్ నాయక్, సంగమేశ్వర్, తుకారాం తదితరులు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా బస్వారాజు పాటిల్ మాట్లాడుతూ.. మహాసభలో చేసిన తీర్మానాల అమలు కోసం ఉద్యమం చేస్తానని తెలిపారు.

సీపీఐ(ఎం) ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

నేడు మెలిగిరిపేటలో జరిగే సీపీఐ(ఎం) ద్వితీయ మహా సభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం నాడు పార్టీ నాయకులు పోస్టర్ విడుదల చేసినట్టు ఆయన తెలిపారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



చౌటకూర్ ప్రజావాణిలో రెండు వినతులు

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెండు వినతులు వచ్చాయని తహసీల్దార్ ఈశ్వర రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే అప్పుడే సరిచేసి పంపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులతో పాటు పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు అందాయన్నారు. ప్రజావాణి అనంతరం జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణి దరఖాస్తులను స్వీకరిచడం తో పాటు, పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కారం చూపి, ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు.అలాగే ప్రత్యేక అధికారులు ప్రతినెలా సమర్పించే ముందస్తు టూర్ డైరీలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఈ టూర్ డైరీ ప్రకారం ప్రతిరోజు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామాల్లో శానిటేషన్ సమస్యల పరిష్కారానికి, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్త కుండా పంచాయతీరాజ్ శాఖ ఏఈలు, జీపి సెక్రెటరీలు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా కెజిబివి పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని, తాగునీటి సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాల్లో తాగునీటి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల విషయానికి వస్తే, రెవెన్యూ శాఖ 30, దరఖాస్తులు, సర్వే ల్యాండ్ రికార్డు 5, పౌర సరఫరాల శాఖ 2, పంచాయతీరాజ్ అండ్ పి టి విభాగం 7, పురపాలక శాఖ 5, జిల్లా సంక్షేమ శాఖ 4, విద్యాశాఖ 1, వ్యవసాయ శాఖ నుంచి 3, వైద్య ఆరోగ్యశాఖ1, ఎక్సైజ్ శాఖ 2 అందాయన్నారు. అన్ని దరఖాస్తులను సత్వరమే పరిశీలించి, సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్జి, మాధురి, డిఆర్‌ఓ పద్మజ రాణి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీ ద్వారా రుణాలు.. రైతులకు జరగని రుణమాఫీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

రుద్రారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ద్వారా పలు బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ కాకపోవడం పై సొసైటీ అధికారిపై సదరు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రుద్రారం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ఆవరణంలో మహాజన రైతు సమస్యలపై సోమవారం జరిగిన అవగాహనా కార్యక్రమంలో రైతులు.. సొసైటీ సెక్రటరీ రాజు పై మండిపడ్డారు. రుద్రారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ కింద క్యాసారం, పాశం మైలారం, ఇస్నాపూర్, లక్డారం, రుద్రారం సొసైటీలో 500 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని రైతులు అంజిరెడ్డి, చాకలి మల్లేష్, కిష్టయ్య, చంద్రారెడ్డి లు తెలిపారు. తీసుకున్న అప్పు ఎప్పటికప్పుడు కడుదాం అంటే మాఫీ అవుతాయంటూ కట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సెక్రటరీ వ్యవహరించాడని మండిపడ్డారు. గత ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వం వరకు రైతులకు చేస్తున్న రుణమాఫీలో కేవలం కొందరికి మాత్రమే రుణమాఫీ అయ్యిందంటే దానికి కారణం ఏమిటని, తప్పిదం ఎక్కడ జరుగుతుందని నిలదీశారు. పదేండ్ల నుంచి ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని 6 గ్రామాల రైతులు ఆందోళన చెందారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సెక్రటరీ రాజును వెంటనే విధుల నుంచి తప్పించాలని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

పౌష్టికత పెంచడమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

గర్భిణులు, పుట్టబోయే పిల్లలతోపాటు బాలింతలకు పౌష్టికత పెంచడానికి ప్రభుత్వం అన్ని విధాల చర్యలు చేపడుతున్నదని డీడబ్ల్యూఓ లలిత కుమారి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ స్థాయి సమావేశానికి కోఆర్డినేటర్ సౌమ్యతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలన్నింటిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి శిశువు రెండేండ్ల వరకు వచ్చే దాకా తీసుకోవాల్సిన ఆహార నియమ నిబంధనలను తల్లులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిస్తున్నామన్నారు. అంగన్వాడీ టీచర్లు తమ తమ కేంద్రాల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషిక ఆహారాన్ని చిన్నారులకు అందించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సీడీపీఓల ద్వారా తమను సంప్రదించాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ అంజమ్మ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ సోహెల్, విజయమ్మ ,అనిత సిబ్బంది ప్రదీప్, పవన్, అనిత, విజయలక్ష్మి, నీరజ, తులసి, రాధమ్మ, సద్గురు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తం వెంటనే అమలు చేయాలి




నవతెలంగాణ-సంగారెడ్డి

అంబేద్కర్ అభయ హస్తం వెంటనే అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దళిత కుటుంబాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షలు ప్రతి దళిత కుటుంబానికి ఇస్తామని చేవెళ్లే డిక్లరేషన్‌లో చెప్పారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా.. దానిపై ఇంకా ఎటువంటి చర్య తీసుకోకపోవడం సరికాదన్నారు. వెంటనే అంబేద్కర్ అభయస్తం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఏర్పడిందన్నారు. సంఘం ఏర్పడి 26వ వసంతంలోకి అడుగుపెడుతున్నదన్నారు. సంఘం ఏర్పడినాటి నుండి అనేక పోరాటాలు నిర్వహించిందని.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం పోరాడుతున్నదన్నారు. కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేపు జెండా ఆవిష్కరణలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు, జయకుమార్, చంద్రశేఖర్, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లని పుట్టనిద్దాం.. ఎదుగనిద్దాం.. చదవనిద్దాం

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో 'ఆడపిల్లని, పుట్టనిద్దాం, ఎదుగనిద్దాం, చదవనిద్దాం'అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. మహిళా చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, సమాజంలో సగభాగం మహిళలే అంటున్నారు తప్ప ఆచరణలో మాత్రం ఎక్కడ కూడా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. మహిళలను గౌరవించే విధంగా సమాజం చూడాలని కోరారు. మహిళలపై దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వాలు పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలన్నారు. నిత్యం అమ్మాయిలు, మహిళల పైన ఏదో రకమైన హింస హత్య జరుగుతూనే ఉన్నాయని.. వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, వాణి, స్వప్న, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో జిమ్ ప్రారంభం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మున్సిపల్ పరిధిలో మొహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఆధునిక హంగులతో చేపట్టిన 'ది లెజెండ్ ఫిట్నెస్ యునిసెక్స్' జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు వారిని శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు మొహమ్మద్ జిలాని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాల సుబ్రమణ్యరెడ్డి, ప్రముఖ బాడీ బిల్డర్ ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం సాధించే వరకు విశ్రమించకండి


- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- చిట్కుల్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో రాత్రి బస



నవతెలంగాణ-పటాన్‌చెరు

లక్ష్యం సాధించేవరకు విద్యార్థులు విశ్రమించకుండా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యార్థిణులకు సూచించారు. మండలంలోని చిట్కుల్ సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం రాత్రి కలెక్టర్ బస చేశారు. ముందుగా రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల స్టడీ అవర్స్ కొనసాగుతుండడాన్ని గమనించి, వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ వంటి అంశాల గురించి పాఠశాల ప్రిన్సిపాల్ కల్పనను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల గదులను సందర్శించి, వారు చేస్తున్న అధ్యయనం, అందుకు అందుతున్న వసతులు వంటి వివరాలను సమీక్షించారు. పదో తరగతి మరియు ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలను పరిశీలించి, వారు సరైన విధంగా చదువుతున్నారా అనే విషయంపై దృష్టి పెట్టారు. అనంతరం అన్ని తరగతి గదులను, డార్మెటరీలు, కిచెన్, డైనింగ్ హాల్ వంటి ప్రదేశాలను సందర్శించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న వసతులు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు సరైన విధంగా ఉన్నాయా అన్నది పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న సరుకుల నాణ్యతపై కూడా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారికి ఉన్న సమస్యలు, అభ్యర్థనలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యా విధానాలు ఎంతవరకు సరైన రీతిలో అమలవుతున్నాయో తెలుసుకోవడానికి ఈ రాత్రి బస కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రంతా పాఠశాలలోనే ఉండి, విద్యార్థులతో కలిసి గడపారు. ఈ సందర్శన ద్వారా విద్యా, వసతి, భోజన వంటి సదుపాయాలు బాగున్నాయా అని సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ అధికారి దేవుజా, తహసిల్దార్ రంగారావు,వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మాజీ ఎంపీపీ దేవదాసు అక్రమాలకు పాల్పడుతున్నాడని.. ఆయనపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని బిడకన్నె గ్రామస్తులు కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. బిడకన్నె గ్రామ సమీపంలో గల శిఖం చెరువులో మాజీ ఎంపీపీ దేవదాస్ ఎలాంటి అనుమతి లేకుండానే అక్రమంగా ఇల్లు నిర్మించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల అవసరాల కోసం మంజూరు జరిగిన సీసీ రోడ్డును సైతం తన ఇంటికి మాత్రమే వేసుకున్నట్టు వివరిం చారు. అక్రమాలపై ప్రశ్నిస్తే తమపై దుర్భాషలా డుతున్నాడని ఆరోపించారు. వెంటనే విచారణ చేపట్టి.. అక్రమా లకు పాల్పడిన ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోపక్క గ్రామ సమీపంలో గల శిఖం చెరువు విస్తీర్ణము దాదాపు 2.18 ఎకరాల వరకు ఉంటుంది. అయితే ఇప్పటికే ఈ చెరువు కట్టపై, చెరువులోపల (ఎఫ్‌టిఎల్)లో ఇళ్ళ నిర్మాణం చేపట్టారు. దాంతో ఈ చెరువు నామరూపాలు సక్రమంగా కనిపించకుండా పోయాయి. విచారణ చేసి సర్వే చేపడితే ఎన్ని అక్రమణలు జరిగాయో బయటపడే అవకాశం లేకపోలేదు.

ట్రైడెంట్ పరిశ్రమలో సర్వీసింగ్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-జహీరాబాద్

మండల పరిధిలోని కొత్తూర్ గ్రామంలో గల ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ సర్వీసింగ్ పనులను పరిశ్రమ డైరెక్టర్ ఖిజర్ యప్తై టెంకాయ కొట్టి సోమవారం ప్రారంభించారు. కాగా 2024-25 సీజన్ క్రషింగ్ కోసం సర్వీసింగ్ పనులు ప్రారంభిస్తున్నట్టు ఆయన తెలిపారు. అనంతరం సర్వమత ప్రార్థనలు చేశారు. దీపావళి పర్వదినం తర్వాత ట్రైడెంట్‌లో చేరుకు గానుగాడిస్తామని, కార్మికులు, రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రాబోయే సీజన్ నిమిత్తం ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కార్మికుల అభిప్రాయలను తెలుసుకొని వారికి సూచనలు ఇచ్చారు. పరిశ్రమ కార్మికులు ట్రైడెంట్ పరిశ్రమ డైరెక్టర్ ఖిజర్ యప్తై, ఎన్సిఎల్టీ ప్రతినిధి మంజీత్‌కు పూలమాల శాలువాకప్పి ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఉగ్గేల్లి రాములు, జగదీశ్వర్, రాములు, ఆదర్శ్, తాహెర్ అలీ, గొల్ల శంకర్ దిడిగి, గొల్ల రాములు, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ మహబూబ్,సంతోష్ కుమార్ గుప్త చైర్మన్ ఆకృతి ఫౌండేషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అశాస్త్రీయమైన సర్దుబాటును నిలిపివేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

జీ.ఓ నెంబర్ 25 ప్రకారం అశాస్త్రీయంగా, అన్యాయంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నారని.. ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీ.వో నెంబర్ 25 ప్రకారం చేస్తున్న ఉపాధ్యాయుల సర్దుబాటు అశాస్త్రీయంగా, అన్యాయంగా ఉన్నదన్నారు. 60 మంది పిల్లలు ఉన్న ప్రాథమిక పాఠశాలలో కేవలం ఇద్దరి టీచర్లను మాత్రమే ఉంచడం విద్యార్థులకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ప్రతీ ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండేలాగా, టీచరు విద్యార్థుల రేషియో 1:20గా ఉండాలని కోరారు. బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టు టీచర్ల భర్తీ చేయాలన్నారు. ఇంగ్లీషు -తెలుగు మీడియం ఉన్నచోట మీడియం వారిగా ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఉపాధ్యాయుడు తరగతికొక గది ఉండే విధంగా తీర్చిదిద్ది పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు బి.సాయన్న, కొండాపూర్ మండల ప్రధాన కార్యదర్శి ఏ.వెంకయ్య, నాయకులు అంజయ్య, ఈశ్వర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు మాంసం దుకాణాలు బంద్ చేయాలి

నవతెలంగాణ -సదాశివపేట

రేపు(బుధవారం) గాంధీ జయంతిని పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల మాంసం దుకాణాలన్నీ మూసివే యాలని సంబంధిత శాఖా అధికారు లు తెలిపారు. ఆదేశాలను విస్మరిస్తే.. షాపులైసెన్స్‌లను రద్దుచేస్తామ న్నారు. అలాగే పురపాలక సంఘం చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.



పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామసభ

నవతెలంగాణ-న్యాల్‌కల్

పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఖలీల్‌పూర్ గ్రామ పంచాయతీలో అధికారులు ప్రజలతో సోమవారం గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప తహసిల్దార్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కలిసిమెలిసి కులమతాలు లేకుండా సోదర భావంతో మెలగాలని, అంటరానితనం లాంటి వాటిపై ప్రజలకు చైతన్యం కల్పించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్యామ్ రావు, పంచాయతీ సెక్రెటరీ అశోక్ కుమార్, గ్రామస్తులు తుక్కన్న, అంగన్వాడీ సిబ్బంది తదితరులున్నారు.

పంటల సంరక్షణపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-కొల్చారం



మండలంలోని ఎనగండ్ల గ్రామంలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త సునీత రైతులకు అడవి పందులు, కోతుల నుంచి పంటల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వరి పంటలో ఎండు తెగులు, కాండం తొలిచే పురుగు, ఉల్లికోడు సుడిదోమ తెగుళ్లపై పంటల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్వేత కుమారి, సైంటిస్టులు రాహుల్, సరిత, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

నవతెలంగాణ-చిన్న శంకరంపేట



మండల కేంద్రంలో మంగళవారం నుంచి అక్టోబర్ 5వ తేది వరకు మంచినీటి సహాయకులకు శిక్షణ ఇవ్వనున్నారు. నాలుగు రోజుల పాటు నాలుగు అంశాలపై వారికి శిక్షణ ఇవ్వనున్నారు. పంపు బోర్వెల్ రిపేరు చేయడం, సింగిల్ ఫేస్ త్రి ఫేస్ మోటర్లు స్టార్టర్ రిపేర్ల పైన శిక్షణ, పైప్లైన్ లీకేజీలు పైప్ లైన్ అతికించడం లాంటివి, పైపు జాయింటింగ్ పైన శిక్షణ, వాటర్ క్వాలిటీ శిక్షణ ఉంటుందని ఎంపీడీవో దామోదర్ తెలిపారు. సూపర్ విజన్ ఇన్చార్జిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇన్చార్జిగా ఏఈ మిషన్ భగీరథ ఉంటారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-పాపన్నపేట



మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో వ్యవసాయ పొలాలో చీడ పురుగులు ఉన్నట్లు గుర్తించామని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.విజయ కుమార్, డాక్టర్ జె.విజయ్ కుమార్, డాక్టర్ సరితలు వెల్లడించారు. వీటి నివారణకు డైనోటెఫ్యూరా తదిత మందులు వాడాల్సి ఉంటుందని మిగతా వివరాలకు పాపన్నపేట వ్యవసాయ శాఖ అధికారులు కలవాలని వారు సూచించారు. వీరి వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి నాగ మాధురి, ఏఈఓలు నాగరాజు, ఆసిస్ తదితరులున్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులు

నవతెలంగాణ-నిజాంపేట్



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండు దరఖాస్తులు వచ్చాయని ఎమ్మార్వో సురేష్ కుమార్ తెలిపారు. ఈ రెండు దరఖాస్తులు భూమికి సంబంధించినవేనన్నారు. ఈ కార్యక్రమంలో రైతు మహమ్మద్ మైముద్ , జెల్లా లక్ష్మణ్ పాల్గొన్నారు.

సాహస విద్యార్థుల అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మెదక్ టౌన్

న్యూ ఢిల్లీకి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ 18 సంవత్సరాల నుంచి 24 సంవత్సరాల లోపు వయసు గల యువతీ యువకుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ హుస్సేన్ తెలిపారు. నిర్ణీత వయసు కలిగి ఉండి, ఏదైనా సాహసం చేసిగాని, ఎవరిదైనా ప్రాణాలు కాపాడటం వంటి సాహసాలు చేసి ఉండాలని పేర్కొన్నారు. ఇలాంటి యువకులు ఉంటే కళాశాలలో సంప్రదించి దరఖాస్తులు నింపి వచ్చే నెల అక్టోబర్ 15వ తేదీన కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ సుధారాణికి అందజేయాలని తెలిపారు. అవసరమైన రుజువులు కూడా సమర్పించాల్సి ఉంటుందన్నారు. అవార్డుల విలువ రూ. 40 వేల నుంచి రూ.1,00,000 వరకు వివిధ స్థాయిలో ఉంటుందని తెలిపారు. కావున సాహసవంతులు ఎవరైనా ఉంటే వెంటనే సంప్రదించాలని సూచించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిస్ పరీక్షలు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ కేంద్రం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ ఆసుపత్రి ఆవరణలో డయాబెటిక్ పెర్మనెంట్ ప్రాజెక్టులో భాగంగా సోమవారం పేషెంట్లకు డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 23 మందికి డయాబెటిక్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుర్క నాగరాజు, సెక్రటరీ రజనకు రామచంద్రం, ట్రెజరర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

తప్పల కుంట, తేనెల కుంటలను కాపాడండి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్

నవతెలంగాణ- కొల్చారం



మండలంలోని రాంపూర్ గ్రామ శివారులోని తప్పల కుంట, తేనెల కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ సోమవారం తహశీల్దార్ గఫ్ఫార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడారు. రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామల యాదగిరి చెరువు శిఖం భూముల ను దాదాపు 8 ఎకరాల మేరకు చదును చేసి కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాకు గురైన భూమిలో గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని గుర్తించి బోర్డును ఏర్పాటు చేశారు. అయినా బోర్డును తొలగించి ఆక్రమించారని తెలిపారు. కబ్జాకు గురైన చెరువు శిఖం భూములను స్వాధీనం చేసుకుని ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు

తిరుమల లడ్డు అపవిత్రతను నిరసిస్తూ భారీ నిరసన

నవతెలంగాణ-మెదక్ టౌన్



తిరుమల తిరుపతి లడ్డు అపవిత్ర ఘటన హిందువుల మనోభావాలను గాయపరచిందని విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. లడ్డు తయారీలో గొడ్డు, పంది కొవ్వు, చేపల మాంసము వంటి వ్యర్థాలను ఉపయోగించడం తిరుమల తిరుపతికి తీవ్రమైన పాపం తలపెట్టారని మండిపడింది. విశ్వహిందూ పరిషత్ రాందాస్ చౌరస్తా వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ, విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం నిరసనలో మాట్లాడారు. తిరుపతిలో చేసిన మహా పాపాన్ని సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి, దోషులను నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా ప్రధాన కూడళ్ళు శివాజీ విగ్రహం వద్ద చౌరస్తాలలో ప్లకార్డులతో శాంతియుత నిరసన తెలియజేసారు. వెంకటేశ్వర స్వామి భక్తులు, హిందూ బంధువులు భారీగా హాజరై నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్కాజి సత్యనారాయణ, జిల్లా సహకార దర్శి చిన్న రామచంద్రం, పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల అరవింద్ గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

సబ్ సెంటర్ పరిశీలన

నవతెలంగాణ-నిజాంపేట్



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్‌ను ధర్మారం వైద్యురాలు హరిప్రియ సోమ వారం సందర్శించారు. సబ్ సెంటర్‌లోని ఫర్నిచర్, లోగోలు, వివిధ రూముల సంకేతాల బోర్డుల గురించి ఆశ వర్కర్లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ లక్ష్మి, బాలమణి, ఎంఎస్ఎస్ఓ సభ్యులు, వెంకటేష్ గౌడ్ ఉన్నారు.

ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో సోమవారం ఏకలవ్యుని జయంతిని సందర్భంగా మండల ఏకలవ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి కుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కుల దైవమైన ఏకలవ్యుడి జయంతి వేడుకలు నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆనాదిగా తమ కులాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపే చూస్తున్నాయన్నారు. మా ఏకలవ్యులకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ మాదిరిగా ఎరుకల జాతికి రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎకలవ్య మండల అధ్యక్షులు కోనేరు శ్రీనివాస్, ఉప అధ్యక్షులు వెంకటేష్, కోశాధికారి ఎలయ్య నర్సింలు,రాజు, నర్సింలు, పోచయ్య సాయి చరణ్, సోని, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నిజాంపేట



మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి చెరువులో మృతదేహమై తేలిన ఘటన నిజాంపేట మండలంలోని రాంపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ గ్రామానికి చెందిన దేవరాజు (32) ఈనెల 25న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చెరువులో శవమై తేలాడు. కుటుంబ సభ్యుల కన్నీటి రోదనలు చూసి గ్రామానికి చెందిన జేల్ల లక్ష్మణ్ గౌడ్ రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. అతని స్నేహితులు కూడా వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నా నవీన్ కుమార్, రాజు మహమ్మద్ అన్వర్, సవుడా నరేష్, గూని పరిసరాములు, రుద్రారం సురేష్ గౌడ్, భూమా గౌడ్ పాల్గొన్నారు.

ఎంపీడీవో ఆఫీస్ సమీపంలోనే మురుగునీరు

- దుర్వాసనను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని భావిస్తే మెదక్-బోధన్ ప్రధాన రహదారి ఎంపీడీవో ఆఫీస్ సమీపంలోనే మురుగునీరు ఉండడంతో విపరీతమైన దోమలు, దుర్వాసన వెదజల్లుతుంది. హవేలీ ఘనాపూర్ ఎంపీడీవో కార్యాలయం సమీపంలో లోపించిన పారిశుధ్యం పట్టించుకోని అధికారులు నిత్యం వందలాది ప్రజలకు దుర్వాసన, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో స్వచ్ఛత గ్రామాలుగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. మండల కేంద్రంలోని కార్యాలయాలకు సమీపంలోనే మురుగునీరు నిలిచిన అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గ్రామాలకు ఆదర్శంగా ఉండాల్సిన మండల కేంద్రం పారిశుద్ధ్యం లోపిస్తుంది. మెదక్ బోధన్ ప్రధాన రహదారికి పక్కన ఉన్న మురుగు కాలువ అధ్వానంగా తయారయింది. నిత్యం మురుగునీరు నిలవడంతో పందులు, దోమల సంఖ్య పెరిగి వాటి ద్వారా ప్రజలకు మలేరియా, డెంగ్యూ రోగాల బారిన పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నామని వాపోతున్నారు. కొన్ని నెలలుగా నీళ్ళు నిలవడంతో దుర్వాసన వచ్చి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి రోజు మండల కార్యాలయానికి ఆ రోడ్డు వెంట వెళ్తాడు. మురుగు నీరు సమస్య పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ఇతర గ్రామాలను వచ్చే ప్రజలు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మురుగునీరు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు



గత కొన్ని నెలలుగా తమ ఇంటి ముందు నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు నీరు నిల్వ ఉండడంతో దోమలు తయారై వాటి వల్ల అనారోగ్య పాలవుతున్నామని, పలుమార్లు పంచాయతీ కార్యదర్శి కి చెప్పినా పట్టించుకోవడంలేదు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది చూసుకుంటానే పోతున్నారు తప్ప పట్టించుకోవడం లేదు. జిల్లా అధికారులు స్పందించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

-ఎండి చాంద్ పాషా హవేలి ఘనాపూర్

కార్మికులకు కనీస వేతనాలను రూ.26 వేలు ఇవ్వాలి

- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- కార్మిక చట్టాలను పకడ్బందిగా అమలు చేయాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్



కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలని సీమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకి సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి బి.బస్వరాజు మాట్లాడుతూ జిల్లాలో వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ నాన్ పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రస్తుత ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి, అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి, నాలుగు లేబర్ కోడ్‌లుగా తెచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. జిల్లాలో 1710 భారీ, మధ్యతరహా పరిశ్రమలు ఉన్నాయని, ఇందులో సుమారు ఒక లక్ష 80 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. నూటికి 90 శాతం పరిశ్రమలు కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వలస కార్మికులకు ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే వారి శవాలని మాయం చేస్తున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారికి సరైన నష్టపరిహారం అందించడం లేదన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఓసారి సవరించాల్సిన కనీస వేతన జీవోను 17 సంవత్సరాలైనా సవరించకపోవడంతో అతి తక్కువ వేతనాలతోనే కార్మికులు పనిచేయాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో కనీస వేతనాల జీవోను సవరించకపోవడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి నెలలో ఒక రూపాయి కూడా పెంచకుండా, పాత వేతనాలతోనే కొత్త జీవోలను ప్రతిపాదించిందన్నారు. కార్మికుల హక్కులను హరించే ఈ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్యం రాజు, శ్రీనాథ్, మహేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రతి వారం సమీక్ష

- ప్రజావాణిలో ప్రజల నుండి 87 దరఖాస్తు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కార స్వభావంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలని, ప్రజావాణి, ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మండల పర్యటనలో గుర్తించిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మన పరిధిలో పరిష్కరించడానికి అవకాశం ఉన్న దరఖాస్తులు పరిష్కారానికి.కాలయాపన చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఏ పి డి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సబ్బులు, నూనెలు, యూనిఫామ్ గుర్తింపు కార్డులు అందించాలి
- పంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-మెదక్ టౌన్



గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు, నాలుగు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కే.నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేవలఖ కిషన్ భవనంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలల నుంచి వేతనాలు బకాయి ఉన్నాయన్నారు. దసరా బతుకమ్మ పండగల రోజుల్లో వేతనాలు లేక గ్రామపంచాయతీ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇదే పని మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పండగల నిర్వహణ చేయలేక ఆందోళనకు గురవుతున్నారన్నారు. పారిశుద్ధ పనులు నిర్వహిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. కార్మికులకు ప్రతినెల ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, బెల్లం వంటివి ఎవరికి గ్రామాలలో ఇవ్వడం లేదన్నారు. యూనిఫామ్‌లు ఇచ్చి సంవత్సరం అవుతుందన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎన్నిసార్లు అధికారులను అడిగినా ఇవ్వడం లేదన్నారు. సిబ్బంది ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు వేల నుంచి పదివేలు ఇవ్వాలని ఉన్న సర్క్యులర్ అమలు కావడం లేదన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జిల్లా నాయకులు పద్మారావు, పోచయ్య పాల్గొన్నారు.

డయల్ 100 సిబ్బంది బాధ్యతగా మెలగాలి

- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలి
- జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ - హవేలి ఘనాపూర్



ప్రజలు ఆపద సమయంలో డయల్ 100 సిబ్బంది పట్ల బాధ్యతగా మెలగాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయల్ 100 అనగానే మొదటగా పోలీసులు గుర్తుకొస్తారని,డయల్ 100 ఎమర్జెన్సీ సర్వీసెస్ ద్వారా ప్రజలను రక్షించడంలో పోలీసుల ఆధునిక, సాంకేతికత పరిజ్ఞానాన్ని వాడడం వారి సామర్థ్యానికి నిదర్శనమన్నారు. బ్లూ కోట్స్,పెట్రోకార్ సిబ్బంది 24 గంటల పాటు ప్రజలతో ఉంటారన్నారు. ఎక్కడ ఏమి జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించేలా ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. నేరాలను ముందే అంచనా వేసి నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, శాంతి భద్రతలకు సంబంధించిన ప్రతీ అంశాన్ని ముందుగానే అంచనా వేయగలగాలని సూచించారు. డయల్ 100 కాల్ ప్రజల వద్ద నుండి ఏదైనా అత్యవసర ఫోన్ కాల్ వచ్చినప్పుడు పోలీస్ పెట్రోకార్ డ్రైవర్లు అత్యవసర సమయంలో ప్రజలు వినియోగించే కాల్స్ పట్ల వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరి సేవలు అందించాలని, డయల్ 100 సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని, అత్యవసర సమయంలో అందుబాటులో ఉండి, వాహనాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.సిఐ సందీప్ రెడ్డి, డీసీఆర్బీ సిఐ మధుసూదన్ గౌడ్, ఐటీ కోర్ టీం సిబ్బంది అమర్,బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని అక్టోబర్ 01 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలీసు అధికారుల అనుమతి లేకుండా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ప్రజా ధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోండి

- ఆర్డీవో జయచంద్రా రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ నమోదు ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమవుతుందని ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు.4 ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రస్తుతం 15 జిల్లాలు ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఇప్పటికే ఓటరు నమోదుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ఆన్లైన్ విధానంతో ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, స్కూల్ అసిస్టెంట్, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లోని టీచర్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి అవకాశం ఉంటుంది. అర్హులైన వారు సీఈఓ తెలంగాణ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఏడాది నవంబరు మొదటి వారం నాటికి కొత్త ఓటరు జాబితాను రూపొందించాలని ఎన్నికల సంఘం విధివిధానాలను జిల్లాలకు పంపించిందని తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తరువాత సవరణలకు గడువు ఇచ్చి డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా వెల్లడించనున్నారు. ఐదేళ్ల కిందట ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేసిన వారంతా తిరిగి కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవాలని తెలిపారు.

డిగ్రీ కళాశాల విద్యార్థికి యోగాసనంలో బంగారు పతకం

నవ తెలంగాణ-మెదక్ టౌన్



భారత యోగాసన, తెలంగాణ యోగాసన అసోసియేషన్‌లు సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ 2024 పోటీలు ఆదివారం నాడు నిజామాబాద్ పట్టణంలో నిర్వహించారు. ఇందులో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి కుమ్మరి కార్తీక్ సీనియర్ రిథమిక్ ఫెయిర్ విభాగంలో బంగారు పతకం, ఆర్టిస్టిక్ విభాగంలో వెండి పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. అలాగే వచ్చే నెల కర్ణాటకలోని బెంగళూరు పట్టణంలో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో కార్తీక్‌ను శాలువతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ ఇంచార్జ్ గణపతి, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-మెదక్ టౌన్



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వమైన బతుకమ్మ పండుగ సంబరాలు కళాశాల మెయిన్ క్యాంపస్‌లో ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ లాంఛనంగా ప్రారంభించారు. అలాగే ఆర్ట్స్ క్యాంపస్‌లో కూడా చరిత్ర సహాయాచార్యులు మహేంద్రుల గణపతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు సాంప్రదాయబద్ధమైన దుస్తులను ధరించి ఎంతో ఆసక్తిగా వేడుకలలో పాల్గొన్నారు. ఈ బతుకమ్మ సంబరాలు కళాశాల మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత విభాగం బాధ్యులు డాక్టర్ శ్రీలత, అధ్యాపకులు సుధారాణి, హరిత, నిదర్శిని, డాక్టర్ అరుంధతి, సంధ్య శ్రీ, ఆఫీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధరణిలో రైతుల ధరణి మాయం

నవతెలంగాణ-చిన్న శంకరంపేట

తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణిలో రైతుల ధరణి మాయమైంది. తమ పేరు మీద ఉన్న భూమి, ఇంకో వ్యక్తి పేరు మీద మారడం, దరఖాస్తు పెట్టుకున్నా ఫలితం లేకపోయింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. భూ సమస్యలపైన రైతులు ఏ మండలానికి సంబంధించిన రైతులు ఆ మండలంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉపతహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజావాణిలో రెండు దరఖాస్తులు, గత సోమవారం 8 దరఖాస్తులు రైతుల భూములకు సంబంధించిన దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఖాజాపూర్ గ్రామానికి చెందిన దిడ్డి గణేష్ శంకరయ్య, దిడ్డి పద్మ, భర్త సిద్ధములు, 2019 -2020 పహాని ప్రకారం గ్రామ శివారులో సర్వే నంబర్ 487లో 30 గుంటల నర ఉన్నది. ఇదే భూమి గ్రామంలో గల కావేరి ఐరన్ స్టీల్ ఫ్యాక్టరీ పేరు మీద ధరణిలో నమోదు అయి ఉన్నందున ఇలాంటి దరఖాస్తులను పై అధికారికి ఎండార్స్మెంట్ చేశామని తెలిపారు. సోమవారం వచ్చిన రెండు దరఖాస్తులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు

- కమిషనర్ రాజ్యాంగ హక్కులను కాపాడాలి
- పన్నుల రూపంలో అధికారుల బేరసారాలు
- మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారని మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు 10 నిమిషాల వ్యవధిలో ఆలస్యంగా హాజరు కాగా, సీసీ కెమెరాలలో ఈ విషయాన్ని గమనించిన మున్సిపల్ చైర్ పర్సన్‌తో పాటు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించి వెళ్లిపోయారన్నారు. ఇలా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్‌లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం ప్రజల తరపున మాట్లాడే హక్కు తమకు ఉందన్నారు. మున్సిపాలిటీలో మొక్కలు నాటకపోగా గతంలో నాటిన మొక్కలను నరికేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల వెన్నుపోటు రాజకీయాలు ప్రజలకు అర్థమవుతున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు పట్టణంలో ఉన్న విద్యా సంస్థలకు, ఫ్యాక్టరీలకు లక్షల రూపంలో టాక్స్‌లు విధిస్తూ, బేరసారాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో భువన్ యాప్ పేరిట మీరు పెంచిన పన్నులను తక్షణమే తగ్గించాలని, ప్రజలపై పన్నుల రూపంలో పెనుభారాన్ని మోపి ప్రజలను ఆర్థికంగా దెబ్బతీయొద్దన్నారు. పెంచిన పన్నులను తక్షణమే తగ్గించ కపోతే, రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారని మున్సి పల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఉమా సత్యలింగం, బొంది అరుణ వెంకట్ గౌడ్, లావణ్య దుర్గారెడ్డి, తలారి పద్మ మల్లేష్ పాల్గొన్నారు.

బఫర్ జోన్‌లల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి



- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట

బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ స్థలాలను గుర్తించి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు మున్సిపల్ అధికారులకు సూచించారు. సోమవారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజుతో కలిసి సాధారణ సమావేశాన్ని చైర్ పర్సన్ నిర్వహించారు. వివిధ వార్డుల కౌన్సిలర్లు ఆయా వార్డుల సమస్యలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లల్లో ఉన్నటువంటి స్థలాలకు మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులెవ్వరు పర్మిషన్ లు ఇవ్వరాదని సూచించారు. ఇల్లు నిర్మించుకోవడం ఒక కల అని, అందుకు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, అటువంటి ప్రదేశాల్లో, సర్వే నెంబర్‌ల్లో ఎవరు నూతన గృహ సముదాయాలను నిర్మించుకోవడం, స్థలాలను కొనడం, అమ్మడం చేయరాదని సూచించారు. సిద్దిపేట లాల్ కామన్ వద్ద ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోయిందని, అందుకుగాను లాల్ కామన్‌ను మరింత సుందరీకరణం చేయాలని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం మున్సిపల్ చైర్ పర్సన్‌ను కోరగా, ఎమ్మెల్యే హరీశ్‌రావు దృష్టికి తీసుకవెళ్లి సమస్యను తొందరలోనే పరిష్కరిస్తామని సూచించారు.పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్, ఎలాక్ట్రిసిటీ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



- గజ్వేల్ సీఐ బి.సైదా

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని గజ్వేల్ సిఐ బి. సైదా అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి వివరించారు. షీటీమ్ ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుళ్లు రాంచంద్రారెడ్డి, మహేష్, స్కూల్ హెడ్మాస్టర్ అనురాధ, అధ్యాపకులు విద్యార్థినీ విద్యారులు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుని సన్మానించిన హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



రిటైర్డ్ ఐన ఉపాధ్యాయులు సురగొని రాములుని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆయన ఇంటికి వెళ్లి సన్మానించారు. అనివార్య కారణాలవల్ల రిటైర్మెంట్ ఫంక్షన్‌కు రాలేకపోయానని హరీశ్‌రావు తెలిపారు. అనంతరం సురగొని రాములు సుజాతను సన్మానించి, మేమొంటోను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు రాజనర్సు, ఆంజనేయులు, సంపత్ రెడ్డి, మల్లేశం, భూపాల్, రాజు, పరుశరాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన తర్వతనే స్థానిక సంస్థల ఎన్నికలు

- ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శిలి కర్రోళ్ల రవిబాబు

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఏదుట సోమవారం ధర్నా. ప్రభుత్వం కుట్రపూరితంగా బీసీ కుల గణన చేయకుండా తాత్సారం చేస్తుందని స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీ కుల గణన కొరకు కమిషన్ ఏర్పాటు చేసి. కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పలు అంశాలపై ప్రజావాణి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విజ్ఞాపన అందించారు. ఈ మేరకు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ళ రవిబాబు మాట్లాడుతూ ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ కార్యక్రమం పూర్తిగా అమలు చేయలేదని వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు అను పథకం కింద ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండు చేశారు. కోన కార్పస్ చెట్లను వెంటనే తొలగించి, ఇతర అవెన్యూ మొక్కలను నాటాలని, లేనిచో భవిష్యత్తులో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, జిల్లా నాయకులు బాబురావు ,సుమన్, సురేష్ పాల్గొన్నారు

పౌర హక్కులకు భంగం కల్పిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ -నంగునూరు



రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులకు భంగం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజగోపాల్ పేట హెడ్ కానిస్టేబుల్ సంపత్ తెలిపారు. సోమవా రం నంగునూరు మండలం జేపీ తాండ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగంతో కలిసి వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవు తారన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదరి భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్, కానిస్టేబుల్ రమేశ్, ప్రధానోపాధ్యాయులు చంద్రం, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, మహిళా సమాఖ్య నాయకురాలు పాల్గొన్నారు.

మర్కుక్ పాఠశాలలో నాస్ పరీక్ష



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువు తున్న 6,9 తరగతులు విద్యార్థుల కు (నాస్) నెషనల్ అచ్యుమెంట్ సర్వే సంసిద్ధత పరీక్షను సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం మాట్లటడు తూ ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థాలను తరగతి వారీగా మదింపు చేసే ప్రక్రియ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్-నాస్)ను పరీక్షలను నిర్వహిస్తున్న మన్నారు. ఈ పరీక్షల ఆధారంగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు, ఉపాధ్యా యుల బోధనా సామర్థ్యాన్ని అంచనావేసి, విద్యాప్రణాళికలు అమలుచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణారావు, రమేష్, మాధవి, పౌజియా, భూజాత, సీఆర్పీ నాయక్, విద్యార్థులు, తదితరులున్నారు.

నేడుఉమ్మడి జిల్లా క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-సిద్దిపేట

ఉమ్మడి జిల్లా త్రైక్వాండో ఎంపికలు అక్టోబర్ 1న, ఉమ్మడి జిల్లా క్రికెట్ ఎంపికలు అక్టోబర్ 2న అండర్ 14, 17 విభాగాలలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ సౌందర్య తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలకు చెందిన త్రైక్వాండో పోటీల ఎంపికలు సిద్దిపేట పట్టణంలోని ఐఎంఏ హాల్లో ఉంటాయని, ఈ పోటీలకు ఇన్చార్జిగా రాచకొండ శ్రీనివాస్ (9441204501)ను ఇతర వివరాలకు సంప్రదించాలని, అండర్ 14 విభాగంలో క్రికెట్ పోటీలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ క్రికెట్ స్టేడియంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు లక్కర్సు రాజు (9848804637), గాడిచర్ల విజయ్(9963798976) ఇన్చార్జిగా ఉంటారని, ఇతర వివరాలకు వీరిని సంప్రదించాలని సూచించారు. క్రీడలకు వచ్చే విద్యార్థులు ఒరిజినల్ బోనఫైడ్ తో హాజరుకావాలని సూచించారు. ఉదయం 9 గంటల వరకు పోటీ నిర్వహించే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

ఐఎంఏ నూతన కార్యవర్గాన్ని అభినందించిన హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట: నూతనంగా ఎన్నికైన ఐఎంఏ కార్యవర్గాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సోమవారం అభినందించారు. ఇటీవల నూతన కార్య వర్గం ఏ ర్పాటైన మేరకు హరీశ్‌రావుని సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో నూతన అధ్యక్షులు డా. చందర్, ఉపాధ్యక్షులు భాస్కర్, డా. గణేష్, డా.బాబు, డా. ప్రణీత్ లు కలిశారు. ఈ సందర్భంగా సిద్దిపేట వైద్యు లు వృత్తితో పాటు సామాజిక సేవ చేయడంలో ఆదర్శంగా నిలుస్తున్నారు అని, అదిశగా నూతన కార్యవర్గం పని చేయాలని సూచించి శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి సీఎస్ఆర్ పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : ఇటీవల ప్రమాద వశాత్తు పాముకాటుకు గురై అప్పన పల్లి గ్రామానికి చెందిన గ్యార భూలక్ష్మి మృతి చెందింది. ఐతే ఈ విషయం పలువురి కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అనంతరం భూలక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అధైర్య పడొద్దని మృతురాలి కుటుంబీకులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొంగరి రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులుగా వంటేరు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు వంటేరు శ్రీనివాస్ రెడ్డి పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. వారికి పీఆర్టీయూ జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొద్దు నాయక్, రాష్ట్ర బాధ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యవర్గంలో పీఆర్టీయూ జగదేవపూర్ మండలానికి ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ప్రధాన కార్యదర్శి శశిధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మర్కుక్ : మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి బ్యాచ్ 2007-2008 కు చెందిన పూర్వ విద్యార్థులు అత్మీయ సమ్మేళనం ఆదివారం సాయంత్రం మర్కుక్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల దశలో గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒక్కరినొక్కరు అత్మీయ ంగా పలకరించుకున్నారు.పూర్వ విద్యార్థులు అందరు కలసి కుటుంబ సభ్యులతో పోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, లక్ష్మణ స్వామి, యాదగిరి, రామకృష్ణ, శ్రీనివాస చారి,పూర్వ విద్యార్థులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్రజెండానే

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

కష్టజీవుల పక్షాన నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే ది ఎర్రజెండా సీపీఐ(ఎం) ఒకటేనని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామ శాఖ ఆరవ మహాసభ సందర్భంగా గ్రామంలోని పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఎగరవేశారు అనంతరం ర్యాలీగా గ్రామంలో తిరిగి మహాసభ సభ నిర్వహించారు. ఈ మహాసభ తిగుళ్ల కనకయ్య అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ ప్రాంతంలో నాడు ఎర్రజెండాలు చేత పట్టుకొని నీ బాంచన్ దొర అనే టువంటి రోజులను తరిమేసి దున్నేవారికి భూమి కావాలని, భూమి పంచాలని, వెట్టి చాకిరి నశించాలని కష్టజీవుల పక్షాన ఆనాడు పోరాటం చేసింది కేవలం ఎర్ర జెండా మాత్రమేనని ఆ ఎర్రజెండా వెలుగులో నేడు గ్రామ స్వరాజ్యాలుగా విలసిల్లి 10 లక్షల ఎకరాలు పంచబడ్డాయా ఆనాడు పంచబడిన భూములే నేడు రైతాంగ చేతిలో రెండు మూడు ఎకరాలు ఉన్నాయని వాటి ఫలితంగా రైతు గర్వంగా తన జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. అంటే ఆనాటి ఎర్రజెండా పోరాట ఫలితమేనన్నారు. నేడు గ్రామీణ ప్రాంతంలో భూస్వాముల స్థానంలో రియల్ ఎస్టేట్ దందాలు మొదలై మరో మారు ప్రజల నుంచి అక్రమంగా భూములు లాక్కుని ప్రయత్నం చేస్తున్నారని. అలాంటి భూములను కాపాడేందుకు సీపీఐ(ఎం) ముందుంటుందని వారు అన్నారు. ఈ ప్రాంతంలో కష్టజీవుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేయడంలో అగ్ర భాగాన నిలిచిందన్న చేర్యాల ప్రాంత ప్రజా సమస్యల కోసం చేర్యాలను తిరిగి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, దేవాదుల కాలువ ద్వారా తపాస్ పల్లి, లద్నూర్, రిజర్వాయర్ ద్వారా దూల్మిట్ట మండలంలోని బెక్కల్, కొండాపూర్ గ్రామాలకు కాలువలు ఏర్పాటు చేయాలని పోరాటం చేసింది సీపీఐ(ఎం) అని రాబోయే కాలంలో ఈ సమస్యల పరిష్కారం కావడానికి పోరాడేది సీపీఐ(ఎం) అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రానున్న కాలంలో పోరాటాలు చేసి ఈ ప్రభుత్వాన్ని గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండే సీపీఐ(ఎం) రాబోయే కాలంలో కష్టజీవుల కోసం నిరంతరం పోరాటాల చేసి వారి హక్కులను సాధించుకుంటుందని అందుకని ప్రతి కార్యకర్త పార్టీ పెరుగుదలకు కృషి చేయాలని ఈ మేరకు సూచించారు. అనంతరం మహాసభలో గ్రామానికి సంబంధించిన సమస్యలపై 1.రామలింగేశ్వర స్వామి భూమిని రక్షించాలని, 2. దూల్మిట్ట మండల కేంద్రం నుంచి నేరుగా గుట్ట క్రింది పక్కనుంచి కూటిగలు వరకు తారు రోడ్డు వెంటనే వేయాలని 3. బేక్కల్ శివాలి తండా నుంచి రామవరం వరకు వేస్తున్న బీటీ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని 4.బెక్కల్ గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఈ సమస్యల అమలు కోసం పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ మహాసభలో నూతన శాఖ కార్యదర్శిలను ఎన్ను కోన్నారు. బెక్కల్ ఒకటవ శాఖ కార్యదర్శిగా మల్లం మొగిలి, బెక్కల్ రెండవ శాఖ కార్యదర్శిగా తీగుళ్ల కనకయ్యలను ఎన్నుకోన్నారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవి కుమార్, మండల నాయకులు పోలిరెడ్డి రాజు, ఎంఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, నాయకులు చొప్పరి కనకయ్య, మల్లం రమేష్, అప్పిస్ రామచంద్రం, మల్లం వెంకటాద్రి, చొప్పరి మల్లయ్య, ఎర్ర రవి, చొప్పరి వెంకటేష్, చింతల రవి, చొప్పరి బాలమైసయ్య, టి రాములు, గౌరబోయిన రవి, వీరస్వామి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పల్లాకు లేదు

- రైతుల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత కొమ్మూరిదే
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్ము రవి

నవతెలంగాణ-చేర్యాల



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్ము రవి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్ము రవి మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గోదావరి ఎస్ఆర్ఎస్పీ అధికారులను ఆదేశించిన వెంటనే తపాస్ పల్లి రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేశారని తెలిపారు. తపాస్ పల్లి జలాలను ఆలేరు నియోజకవర్గానికి మళ్లించడం లేదని, కావాలని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే తపాస్ పల్లి రిజర్వాయర్ నీటి జలాలను సిద్దిపేటకు తరలించడంలో బీఆర్ఎస్ నాయకులు ముఖ్య పాత్ర పోషించారని, అలాంటి నాయకులు తపాస్ పల్లి డ్యాం, నీటి జలాల గూర్చి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆనాడు లేని సోయి ఈనాడు రావడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, అందుకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు ఉన్న ఎమ్మెల్సీ నేటి ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గోదావరి జలాలను మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పాదాలు కడిగి నీళ్లను మళ్లించి ఇక్కడి రైతుల పొట్టను కొట్టిన ఘనతను మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి అనవసరపు మాటలు మాట్లాడితే రైతులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు కృష్ణ, కౌన్సిలర్ తార -యాదగిరి, పిఏసీఎస్ డైరెక్టర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణరావుపేటలో ప్రభుత్వ భూములు కబ్జా

- ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

నారాయణరావు పేట మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల పక్షం పార్టీల నాయకులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు. భూములను రికవరీ చేసి ఆ భూములను ప్రభుత్వ భవనాలు నిర్మించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో ప్రభుత్వ భూ ములు భూ అక్రమార్కులు ఆక్రమించుకుంటున్నారని కలెక్టర్, జేసీకి, ఎమ్మార్వోలకు ఈ పదుల సంఖ్యలో వివరణలు ఇచ్చామన్నారు. ప్రభుత్వ భూములు కాపాడ డంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ పూర్తిగా విఫలమైందనిమండి పడ్డారు. ప్రభుత్వ భూములు ఎవరైతే ఆక్రమించుకున్నారో వారిపై కేసులు నమోదు చేసి వారి నుంచి ప్రభుత్వ భూములు తీసుకొని గ్రామానికి అభివృద్ధికి ఆ భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇలా ఎన్నిసార్లు చెప్పిన వాళ్ళు నిమ్మకు నీరు ఎత్తకుండా భూ అక్రమలకు పాలు పాల్పడుతున్న వారికి మద్దతుగా నిలుస్తున్న ఈ రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు భూకబ్జా దారులకు సపోర్ట్ ఇస్తూ ప్రభుత్వ భూములు వారికి అప్పజెప్తున్నారని ఆరో పించారు. అఖిలపక్ష ఆధ్వర్యం లో పది రోజుల్లో టైము వ్యవధిలో ప్రభుత్వ భూములు ఎవరైతే ఆక్రమించుకున్నారో వారిపై క్రిమినల్ కేసులు పెట్టి అట్టి భూములను రికవరీ చేసి ఆ భూములను ప్రభుత్వ భవనాలు నిర్మించాలని కోరినట్లు తెలిపారు. ఒకవేళ భూ ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసు పెట్టకుండా ఈ పది రోజుల టైం వ్యవధిలో ఆ భూములు రికవరీ చేయ కుండా నిర్లక్ష్యం వహిస్తే కచ్చితంగా అఖిలపక్ష ఆధ్వ ర్యంలో ఆమర నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు జిల్లెల్ల రమేష్ గౌడ్, పొన్నాల బాబు, కొంనాయ్య ఎల్లయ్య, కొంగరి దేవరాజు, భాగన్న కరుణాకర్, బిట్ల శ్రీనివాస్, బొంగరపు రాజిరెడ్డి, పిట్ల భూమయ్య నవీన్ గౌడ్, స్వామి, పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టిన దుండగున్ని కఠినంగా శిక్షించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష

నవతెలంగాణ-చేర్యాల



కొమురవెల్లి మండల పరిధిలోని ఓ గ్రామంలో బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఏఐఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశంలో శిరీష మాట్లాడుతూ పశ్చిమబెంగాల్‌లో ఒక డాక్టర్ పై అత్యంత పాషవికంగా లైంగిక దాడి జరిగిన సంఘటనను మరువక ముందే జిల్లాలో అభం శుభం తెలి యని పసిపాపపై లైంగిక దాడికి ఒడిగట్టిన ఘటన వెలుగులోకి రావడం ఘోరమన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు అనేకచోట్ల జరుగుతున్నా కఠినమైన చట్టాలు చేసినా దేశం, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కళాశాలలు, పాఠశాలల వద్ద ఆకతాయి మూకలు ఆడపిల్లలను వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఆడపిల్లలను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారని, ఎక్కడ నుంచి ఏ దుండగుడు వచ్చి తమ పిల్లలను పాడు చేస్తారనే భయం తల్లిదండ్రులలో నెలకొందని అన్నారు. వ్యసనాలకు బాని సలై మద్యం, డ్రగ్స్ సేవిస్తూ ప్రేమ పేరుతో అనేక మంది ఈ దేశంలో బలి అయిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వరంగల్‌లో శ్రీ లక్ష్మీ ఘటన నుంచి నిర్భయ, అభయ, దిశ మొదలుకొని మారుమూల పల్లెల్లో అనేకమంది ఆడపిల్లలు అత్యాచారాలకు గురై తమ మానప్రాణాలను పోగొట్టుకుం టున్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో స్పందన, శృతి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి... దాతల సహకారం అవసరం

- డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థుల అభ్యున్నతకి దాతల సహకారం అవసరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని క్యాసారం ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డిలతో కలిసి దాత కప్పు భాస్కర్ సహకారంతో 50 మంది విద్యార్థులకు దుస్తులు, స్టడీ మెటీరియల్ అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహ అవసరమని, తోటి వారికి చేతనైనంత సహాయం చేస్తే భగవంతుని ఆశీస్సులు మనపై అన్ని రకాలుగా ఉంటాయని స్పష్టం చేశారు. అంతేగాకుండా క్యాసారం పాఠశాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ప్రధానోపాధ్యాయులు రవీందర్రావును కోరారు ఈ కార్య క్రమంలో కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాదగిరి, కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, డాక్టర్ వహీద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, నాయకులు సురేష్, అంజద్, క్యాసారం బాబా తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

- కుటుంబ పోషణ భారమవుతుందని ఆవేదన
- వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు స్పందించాలని వినతి
- టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్, జూనియర్ కళాశాల పార్ట్ టైం ఉపాధ్యాయులు

నవతెలంగాణ- దుబ్బాక రూరల్

4 నెలల బకాయి వేతనాలు అందక తమ కుటుంబాలను సరిగా పోషించుకోలేకపోతున్నామని దుబ్బాకలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో పని చేసే పార్ట్ టైం ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం సైతం ప్రతినెల 10వ తేదీ లోపునే వేతనాలు అందించిందని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వకుండా 4 నెలలుగా ఇబ్బం దులకు గురి చేస్తుందని వాపోయా రు. జీతాలు అందక కుటుంబ పోషణ భారమవుతుందన్నారు. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ పెద్దలు సత్వరమే స్పందించి 4నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అశోక్, రమేష్, శ్రీనివాస్, ప్రకాష్, పర్శరాములు, నరేష్, కనకరాజు, శేఖర్, తదితరులున్నారు.



కొండా సురేఖ జోలికివస్తే మిమ్మల్ని తెలంగాణ ప్రజలే వదిలిపెట్టరు

నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్ర మంత్రి కొండా సురేఖ జోలికివస్తే, మా పద్మశాలి ఆడపడుచును చిన్నచూపు చూస్తే మిమ్మల్ని తెలంగాణ ప్రజలే వదిలి పెట్టారని, మిమ్మల్ని అడ్డుకోవడం ఖాయమని కాంగ్రెస్ పద్మశాలి సిద్దిపేట జిల్లా యువ నాయకులు వంగరి నాగరాజు, సాధుల పవన్, మడూరి విజయ మోహన్, సామల సంతోష్, గుడ్ల అనిల్, బల్ల రవిలు అన్నా రు. సోమవారం సిద్దిపేటలో వారు మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ, రాష్ట్ర అటవి, పర్యావరణ దేవాదాయ శాఖ మం త్రి కొండా సురేఖ సిద్దిపేటలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి వచ్చిన సందర్భంగా స్థానిక పార్లమెంటు సభ్యులు రఘునందన్‌రావు చేనేత సమస్యలను నూలు దండతో మీకు సమస్యల మాల వేస్తున్నానని దండ వేశారని, కానీ కొంత మంది అగౌరవపరుస్తూ, విష ప్రచారం చేస్తున్నరని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. విష ప్రచారం ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని అన్నారు. హరీశ్‌రావు, కేటీఆర్‌లు పవిత్రమైన నూలుదండ విలువ తెలుసుకోవాలని అన్నారు. ఒక పద్మశాలి ఆడబిడ్డ కొండా సురేఖను ఇలా అగౌరవ పరచడం మీరు తెలంగాణా మహిళ పట్ల మీకున్న గౌరవం బయటపడిందని తెలిపారు. వెంటనే బేశరతుగా బహిరంగంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర యోగ పోటీల్లో గోల్డ్ మెడల్స్

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజాంబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు బంగారు పతకాలను సాధించి, జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ , యోగా శిక్షకులు తోట సతీష్, సంధ్యలు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ 18 నుంచి 28 ఏళ్లలోపు వారికి నిర్వహించిన రిథమిక్ పెయిర్స్ విభాగంలో ఎల్. సింధూరి, మనీషా లు ఫైనల్స్ లో విజేతలుగా నిలిచి బంగారు పతకాన్ని సాధించారని, 45 నుంచి 55 ఏళ్లలోపు పురుషుల విభాగం లో ట్రెడిషనల్ ఈవెంట్ పోటీలో పల్లె సురేష్ గోల్డ్ మెడల్ సాధించాడని, 45 నుంచి 55 ఏళ్లలోపు మహిళల విభాగం ట్రెడిషనల్ ఈవెంట్ లో ఉమాదేవి 4 వ స్థానం లో నిలిచారని, 28 నుంచి 35 ఏళ్లలోపు మహిళల విభాగం ట్రెడిషనల్ ఈవెంట్ లో శ్రీ ప్రసన్న 4వ స్థానం సాధించారని తెలిపారు. విజేతలకు తెలంగాణ రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు నందనం కృపాకర్ రామ్ రెడ్డి లు పతకాలను, సర్టిఫికెట్లను బహుకరించారని తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, గౌరవాధ్యక్షులు అంజయ్య, చీఫ్ పాట్రన్ చిప్ప ప్రభాకర్, ఉపాధ్యక్షులు విక్రం రెడ్డి, హరిప్రసాద్‌లు విజేతలను, శిక్షకులను అభినందించారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు

నవతెలంగాణ-సిద్దిపేట



భారత్ నగర్ సెక్టార్‌లో పోషణ మాసం సందర్భంగా సీడీపీఓ శారద, ఏసీడీపీఓ ఛాయాదేవి, ఐసీడీఎస్ సూప ర్వైజర్ స్వప్న లు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, బాలింతలకు పౌష్టి కాహారం అందించారు. ఆదేవిధంగా ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ సిలిండర్ల బాండ్‌ల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి 6 గ్యారంటీ ల్లో భాగంగా 500 లకే గ్యాస్ సబ్సిడీ బాండ్‌లను లబ్దిదారులకు అందజేశారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, నంగునూరు రేషన్ డీలర్లు కోలా యాదగిరి, కృష్ణ, ఇరుకుల రంజిత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అనరాజు నాగరాజు, గౌరబోయిన సంపత్, చెలికాని యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ-సిద్దిపేట



ఉమ్మడి మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ దిశగా జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ప్రయత్నాలు ఫలించాయి. మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయమై సోమవారం మంత్రి సురేఖ, మంత్రి దామోదర రాజనరసింహతో కలిసి సీఎంతో గంటకు పైగా చర్చలు జరిపారని తెలిసింది. పలు సమీకరణాల పై సుదీర్ఘ చర్చ అనంతరం సీఎం నామినేటెడ్ పోస్టుల భర్తీ పై స్పష్టతనిచ్చారని, దసరాలోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ పూర్తి చేయనున్నట్లు తెలిసింది.

పొట్లపల్లిలో ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ జన్మదిన సందర్భంగా స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సతీష్ కుమార్ ఆయురారోగ్య లతో ప్రజలకు మరింత సేవ చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొమ్మిర నరసింహారెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ నాంపల్లి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతకింది వెంకటస్వామి, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్, దేవసాని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా మర్కుక్ మండలంలోని మర్కుక్ ప్రాథమికోన్నత ఎర్రవల్లిలో పనిచేస్తున్న ఎ.కనకరావు, ఎంపికైన విషయం తెలిసిందే. సోమవారం చిట్యాల ఐలమ్మ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఎల్లేష్, రాజక సంఘం అధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం.కనకరావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు వెంకటేశంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మెతుకు నర్సింలు, మర్కుక్ రజక సంఘం నాయకులు పాపోల్ల రాజు, బాబు, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు, నాయకులు, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, ఓంకార్ రాధకృష్ణ, విజయ, తదితరులున్నారు.

ఇందిరా నగర్ స్కూల్ అంటే నాకు ఎంతో ఇష్టం



- ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట

ఇందిరా నగర్ స్కూల్ అంటే నాకు ఎంతో ఇష్టమని, ఉపాధ్యాయులంటే ఇంకా ఇష్టమని, స్కూల్ ను ఇంత గొప్ప గా తీర్చిదిద్ది రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇందిరా నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇప్పులో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను హరీశ్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ఈప్పు లో ఫారన్ లాంగ్వేజ్‌లు నేర్చుకొని, అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. ఇక్కడి పిల్లలు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని, అన్నారు. రూ.10 లక్షలు ఆడిటోరియంకు మంజూరు చేస్తున్నామని అన్నారు. నట్కో వారు రూ.40లక్షలు ఇస్తున్నారని, అవసరమైన పనులు చేసుకుందామని, ఆదనపు తరగతి గదులు నిర్మిస్తామని అన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఈ స్కూల్ ఎంపిక అయ్యిందని, కేంద్రం నుంచి అదనపు నిధులు వస్తాయని తెలిపారు. అద్భుతమైన ప్రతిభ చూపాలని, పిల్లలకు ఐపాడ్‌లు ఉచితంగా ఇస్తా అన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, సాయంత్రం విద్యార్థులకు అల్పాహారం అందిస్తానని అన్నారు. త్వరలో ఇందిరా నగర్ పాఠశాల ఉపాధ్యాయులకు స్పెషల్ గిఫ్ట్‌తో వస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశం

నవతెలంగాణ-గజ్వేల్




గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి అధ్యక్షతన, కమీషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మూడు అంశాలపై చర్చించి అట్టి అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ పారిశుద్ధ్య పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కడ కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ఏ.ఈ శ్రీధర్ రెడ్డి డీ.ఈగా పదోన్నతి పొందిన సందర్భంగా వారినీ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, వీడుకోలు పలికారు. సమావేశంలో గౌరవ వైస్ చైర్మెన్ జకీయోద్దీన్ గౌరవ కౌన్సిలర్స్ సభ్యులు, గౌరవ కో-అప్షన్ సభ్యుల సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు

ప్రమాదాలకు సమన్వయంతో భద్రత చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



రహదారి ప్రమాదాలు జరగకుండా సమన్వయంతో భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాల యంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ డా.అనురాధ తో సంబంధిత శాఖల అధికారులతో డిస్ట్రిక్ లెవెల్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశ నిర్వహించి జిల్లాలో రహదారి భద్రతపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ, రాష్ట్ర ఇతర అన్ని రకాల రహదారుల్లో ఎలాంటి వాహన ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నివారించేందుకు తగు భద్రత చర్యలను తీసుకోవాలని అన్నారు. ఆర్ అండ్‌బి అధికారులు జిల్లాలోని వారి పరిధిలో గల రహదా రుల్లో ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ప్రమాద సూచికల బోర్డులను ఏర్పాటు చేయడం, ప్రధాన రహదారులను కనెక్ట్ అయ్యే ప్రాంతా లలో తప్పకుండా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు, గుంతలను పూడ్చాలని అన్నా రు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు బ్లింకింగ్ లైట్లు అన్ని పనిచేసేలా చూడాలని, రోడ్డు యూ టర్నుల వద్ద ఏపుగా పెరిగిన మొక్కలను కత్తిరించాలని, రోడ్లకు ఇరువైపులా పరీతంగా పెరిగిన ఎరోమా మొక్కల కొమ్మలను కత్తిరించాలని, గుంతలు పడ్డ ప్రాంతాలలో రోడ్లను మరమ్మత్తు చేయాలని, హైవే రోడ్లకు కనెక్టింగ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించాలని ఆదేశించారు. నిర్దేశిత దూరం పాటించి వైన్ షాప్ లకు పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వాల ని ఎక్సైజ్ శాఖ అధికారులు సూచించా రు. పోలీస్ వారు కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇప్పించి ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. మాదకద్ర వ్యాల నియంత్రణపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుటకు అందరు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలలో కమిటీలు వేసి విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన చర్యలు చేపట్టాలని అన్నారు. మద్యపానం, ధూమపా నం ఇతర డ్రగ్స్ కు అలవాటయినా ప్రజలను గుర్తించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గల డి అడిక్షన్ సెంటర్కు పంపి చికిత్స అందించాలని అన్నారు. మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ఫలితాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట సబ్ జైల్లో లో ఖైదులకు కల్పిస్తున్న సౌకర్యాలు, , వారికి కలిగిన హక్కులు, న్యాయ సహాయం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్, డీఎఫ్ఓ శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాస మూర్తి, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఏసీపిలు మధు, పురుషోత్తం, సతీష్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, వైద్య ఆరోగ్య, జైల్స్, రెవెన్యూ, ఆర్టీసీ, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

గ్రామ సమస్యలపై ఐక్యంగా పోరాడాలి


-సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల



గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలపై ఐక్యంగా, పట్టుదలతో పోరాడాలని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కడవేరుగు గ్రామ పార్టీ శాఖ మహాసభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కడవేర్గు బస్టాండ్ వద్ద పార్టీ జెండాను కొంగరి వెంకట మావో ఆవిష్కరించారు. అనంతరం ఆరుట్ల మల్లేశం అధ్యక్షతన జరిగిన మహాసభలో కొంగరి వెంకట మావో మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న బూర్జువా, భూస్వామ్య లక్షణాలు గల ప్రభుత్వాలు బడా భూస్వాముల కార్పొరేట్ వర్గాల కొమ్ముగాస్తు పేదలను, రైతులను, కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ మోయలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంఘటితంతో పార్టీ కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలను గుర్తించి సంఘటితంగా పోరాడితే సమస్యలన్నీ పరిష్కరించబడతాయని తెలిపారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలపై రాబోయే రోజుల్లో అధ్యయనం చేస్తుందని, ప్రస్తుతం గ్రామంలోని ప్రజలు రేషన్ కార్డుల కోసం, పెన్షన్ల కోసం, ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని ఈ సమస్యలతో పాటు గ్రామంలో సీసీ రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి సమస్య భూ సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని, వీటిపై ఇంకా లోతుగా గ్రామంలో అధ్యయనం చేసి పోరాటాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. మహాసభలో శాఖ కార్యదర్శిగా మర్యాల సత్తయ్య తిరిగి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, రామ్ సాగర్ మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు పిట్టల శ్రీనివాస్, బాగోతం బాబు, జల్లి రాములు, మడికొండ కిష్టయ్య, కోడూరు బుచ్చయ్య, భద్రయ్య, పిట్టల యాదయ్య, ప్రశాంత్, పిట్టల చిన్న మల్లయ్య, బాగోతం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ఆరోగ్యవంతులు




- మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

క్రీడారంగంలో పాల్గొనే క్రీడాకారులు ఆరోగ్యవంతులుగా ఉంటారని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం హుస్నాబాద్ మినీ స్టేడియంలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 ఎస్జీఎఫ్ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి సెలక్షన్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో తమకిష్టమైన ఆటల పోటీల్లో పాల్గొనాలన్నారు. మానసికంగా రాబోయే సమస్యలను ఎదుర్కోవటానికి ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి, దొడ్డి శ్రీనివాస్ , సహకార సంఘం చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, ,కేడం లింగమూర్తి, పీఈటీలు, నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చైర్మెన్ ప్రీతంని కలిసిన పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట




రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతంని సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సోమవారం హైదరాబాద్ లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట నియోజకవర్గంలోని దళితుల సంక్షేమ కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి, త్వరలోనే సిద్దిపేట నియోజకవర్గం లో పర్యటించి, దళితుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రుణాలు మంజూరుకు పెద్ద మొత్తంలో నిధులు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, గాంధారి నరేందర్ రెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మద్దూరు, దూల్మిట్ట మండలాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూల్మిట్ట మండలాల్లో నేడు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు విద్యుత్ శాఖ ఏఈలు సుధీర్ బాబు, శ్రీనివాసరావు, లు సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్త్యాల సబ్ స్టేషన్‌లో 132 కేవీఎస్ఎస్ మరమ్మతుల కోసం ఎల్ సీ తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయ బావులకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు తెలిపారు. గ్రామాలలో సింగిల్ ఫేస్ సరఫరా యధావిధిగా ఉంటుందని వారు తెలిపారు. విద్యుత్ అంతరాయానికి రైతులు సహకరించాలని కోరారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కుటుంబ సభ్యులతో గొడవపడిన మహిళ మద్యం మత్తులో గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటన మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం గ్యార మంగవ్వ (66)కు మద్యం సేవించే అలవాటు ఉంది.గత నెల 22న అదే గ్రామానికి చెందిన భూలక్ష్మి మృతి చెందగా మూడు రోజుల పిట్టకు పెట్టే కార్యక్రమానికి తన భర్త తో కలిసి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చింది. ఐతే అదే రోజు సాయంత్రం మద్యం సేవించి భర్త తో గొడవపడగా భర్త సర్దిచెప్పి పనిమీద ఊళ్లోకి వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళాడు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో మంగవ్వ గడ్డి మందు తాగానని భర్తకు ఫోన్ చేసి చెప్పింది. విషయం తెలుసుకున్న భర్త హుటాహుటిన ఇంటికి చేరుకుని సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్లోని మెడికర్ హాస్పిటల్ కి తరలించాలని రిఫర్ చేయగా సోమవారం తెల్లవారుజామున 12 గంటల 8 నిమిషాలకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. గత 6 నెలల క్రితం మద్యం మత్తులో తాను చనిపోతానని బావి దగ్గరకు పరుగెత్తిందని, తాగిన మైకంలో మతిస్థిమ్మితం లేక గడ్డి మందు తాగి చనిపోయిందని మృతురాలి భర్త మైసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

అక్కెం శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి


- సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

అప్పుల బాధతో పురుగుల మందు తాగి మృతి చెందిన హమాలీ కార్మికుడు అక్కెం శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని ఐనాపూర్ గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ అప్పుల బాధతో హమాలీ కార్మికుడు మృతి చెందాడని అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ హమాలి సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తాడూరి రవీందర్, తేలు ఇస్తారి, సాయిలు, తాడూరి మల్లేశం, హమాలీ కార్మికులు మెతుకు కృష్ణ, నరసింహులు, రవి ,దండు బాల్ నర్సు, దండు స్వామి పాల్గొన్నారు.

భాషా బీడీ యాజమాన్యంతో చర్చలు విఫలం

నవతెలంగాణ-సిద్దిపేట




భాషా బీడీ కంపెనీని కొనసాగించాలని కోరుతూ ఏసీఎల్ శ్రీనివాస్ రావు సమక్షంలో భాషా బీడీ కంపెనీ యజమాన్యంతో జరిపిన చర్చలు విఫలమైనట్లు హెచ్ఎంఎస్ బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇదారి మల్లేశం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తిరిగి చర్చలను వచ్చే నెల 17కు వాయిదా వేస్తున్నట్లు ఏసీఎల్ తెలిపారని అన్నారు. భాష బీడీ కంపెనీయజమాన్యం దిగి రాకపోతే లేబర్ యాక్ట్ ప్రకారంగా కేసులు వేస్తామని ఏసీఎల్ తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జాతీయ కార్యదర్శి సుదర్శన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి లక్ష్మణ్, కార్మికులు లలిత, లావణ్య, పద్మ మంజుల, కవిత తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- హుస్నాబాద్ మున్సిఫ్ కోర్ట్ జూనియర్ జడ్జి శివరంజని


పతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ప్రజలందరూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని హుస్నాబాద్ మున్సిపల్ జూనియర్ జడ్జి శివరంజని అన్నారు. సోమవారం కోర్టు ఆవరణంలో స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కోర్టు ఆవరణంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యంగా ఉంటామని, ప్రజలందరూ ఇంటిలో తడి పొడి చెత్త వేరువేరుగా చేసి పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జడ్జి కృష్ణ తేజ్ ,ఏజీపీ వోగ్గోజు సదానందం, బారు ప్రెసిడెంట్ మురళీ మోహన్ కమిషనర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన, అనురాగ్ విశ్వవిద్యాలయల మధ్య అవగాహన ఒప్పందం

నవతెలంగాణ-ములుగు




సిద్దిపేట జిల్లా ములుగు కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యమ విశ్వవిద్యా లయం, అనురాగ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ హైదరాబాదుల మధ్య సోమవారం విశ్వవిద్యాలయ పరిపాలన కార్యాలయంలో ఉపకులపతి డా. బి. నీరజ ప్రభాకర్ విశ్వవిద్యాలయం అధికారుల సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. అవగాహన ఒప్పందంపై విశ్వవిద్యాలయం తరపున అధికారులు, అనురాగ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్, హైదరాబాద్ సంస్థ తరపున డా. మంత్రి అర్చన, డీన్ డా. నారాయణరెడ్డి, పరిశ్రమ శాఖ అధికారి డా. డి. ప్రతిభ సంతకాలు చేయడం జరిగింది. ఈ అవగాహన ఒప్పందం సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో సహకారాలు కలిగి ఉండటం, ఉద్యానా పంటలలో కృత్రిమ మేధా ఆధారిత, సెన్సార్ ఆధారిత సాంకేతిక ఇంటర్ డిసిప్లీనరీ రీసెర్చ్ ప్రోగ్రామ్లపై ఇద్దరి మధ్య సహకార పరిశోధన కార్యక్రమాలను నిర్వహించడం. ఈ సమావేశంలో. డా. ఎ. భగవాన్, డా. డి. లక్ష్మీనారాయణ, డా. ఎం. రాజశేఖర్, డా. డీ. విజయ అధికా రులు, విద్యార్థులు ు పాల్గొన్నారు.

ఉద్యోగానికి విరమణ కానీ ప్రజాసేవకు కాదు

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య

నవతెలంగాణ -రాయపోల్



ప్రభుత్వ ఉద్యోగానికి విరమణ కానీ ప్రజా సేవ చేయడానికి ఎప్పుడు విరమణ ఉండదని వ్యవసాయ మార్కెట్ కమిటీలో నలభై సంవత్సరాలుగా పని చేసి ఉద్యోగ విరమణ చేస్తున్న వంగల రాజంకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, కామ్రేడ్ అమర్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రం మార్కెట్ కమిటీ కార్యాలయంలో వంగల రాజం పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ హోదాలో పని చేస్తూ వచ్చిన వంగల రాజు వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ గా దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు ఉద్యోగ విరమణ చేశారు. కుటుంబ బాధ్యతలు అనేక సమస్యలు, పనుల ఒత్తిడిలో కూడా ప్రత్యామ్నాయ రాజకీయాల్లో కూడా నిలబడ్డాడు. ఉద్యోగ నిబద్ధతలో నిజాయితీగా పని చేస్తూరైతులకు మేలు చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగానికి విరమణ తప్ప సామాజిక కార్యక్రమాలు ప్రజాసేవ చేయడానికి వయసుతో సంబంధం లేకుండా సమాజ సేవ చేయాలని ఆకర్షించారు. ఈ కార్యక్ర మంలో గొర్రె కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరియాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్ వైజర్ సుగ్రీవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు సునీల్, బీఆర్ఎస్ బీసీ సమన్వయ కన్వీనర్ రణం శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ వేమ శ్రీను, ఏఎంసీ అధికారులు రహీం, వెంకటయ్య, నందు, సూరంపల్లి మహేందర్ పాల్గొన్నారు

చేర్యాల ప్రాంత చెరువు, కుంటలను మొదట నింపాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



ఉమ్మడి చేర్యాల మండలంలోని చెరువులు కుంటలు నింపిన తర్వాతనే తపస్ పల్లి రిజర్వాయర్ నీటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తపాస్ పల్లి సీపీఐ(ఎం) పార్టీ 5వ శాఖ మహాసభ కంకణాల నర్సింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సత్తిరెడ్డి మాట్లాడుతూ చేర్యాల మద్దూరు ఉమ్మడి మండలాలలో ఉన్న చెరువులు కుంటలు నింపిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు నీటిని తీసుకెళ్లాలని అన్నారు. గతంలో సిద్దిపేట ప్రాంతానికి, ఇప్పుడు ఆలేరు ప్రాంతానికి రిజర్వాయర్ నీటిని తీసుకెళ్లడం వల్ల ఈ ప్రాంతంలోని చెరువులు పూర్తిస్థాయిలో నిండక ఎండాకాలం ప్రారంభం కాకముందే భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వాళ్లు తమ ప్రాంతాలకు ఇష్టం వచ్చినట్లు నీటిని తీసుకుపోయి ఈ ప్రాంతం వారికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలోని చెరువులు కుంటలు నింపనీ లేనిపక్షంలో రైతులను ప్రజలను ఏకం చేసి ఉద్యమిస్తామన్నారు. గ్రామంలో వీధిలైట్లు, మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, అయినాపూర్ నుంచి తపస్ పల్లి నుంచి రాజీవ్ రహదారికి పోయే రోడ్డు గతుకులు పడి అధ్వాన్నంగా ఉందని వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా మలకని కనకయ్య ను, సోషల్ మీడియా కన్వీనర్ గా కంకణాల చంద్రమును, మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, శాఖ సభ్యులు కనకయ్య, నరేష్, స్వామి, శ్రావణ్ కుమార్, పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

- కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్
- చౌటపల్లి గ్రామంలో ఉద్రిక్తత, విచారణ చేపట్టిన పోలీసులు
- పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-అక్కన్నపేట





అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పంటించారు. దీంతో తెలంగాణ తల్లి విగ్రహం పాక్షికంగా దెబ్బతిన్నది . ఈ ఘటనపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు తెలంగాణ తల్లికి నిప్పంటించడంపై పెద్ద వివాదానికి దారి తీస్తుందని ముందస్తుగా గ్రామానికి పోలీసులను పంపడంతో పాటు సంఘటన స్థలానికి వచ్చిన ఎస్సై విజయ్ భాస్కర్ గ్రామస్తుల సమక్షంలో విచారణ జరిపారు. నిప్పంటించిన దుండగులను పట్టుకుంటామని తెలిపాడు.అక్కన్నపేట ప్రాంతంలో ఈ సంఘటన జరగడం ఇదే మొదటిసారి, సంఘటన వెనుక ఎవరున్నారని సర్వత్ర చర్చ జరుగుతుంది. గతంలో ఈ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే సమయంలో కొంత వివాదం జరిగింది. ఈ ఘటన వెనుక పార్టీ నాయకులేమైనా ఉన్నారా అనే చర్చ జరుగుతుంది. అదే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. తల్లిలాంటి తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాల ని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు వచ్చి, నిప్పంటించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విగ్రహానికి పాలాభిషేకం చేసిన నాయకులు పూర్తిస్థాయి విచారణ జరపాలన్నారు. ఈ ఘటనపై గ్రామ అధ్యక్షుడు వెల్ది రంగారావు తెలంగాణ తల్లి విగ్రహ నిప్పంటించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ విజయ్ భాస్కర్ కు ఫిర్యాదు చేశారు

కుల వివక్షత పాటించడం చట్టరీత్యా నేరం

నవతెలంగాణ-రాయపోల్



దేశంలో మనుషులందరూ సమానమేనని కుల, మత వివక్షత పాటించడం చట్టరీత్య నేరమని ఆర్ఐ ప్రభాకర్, ఏఎస్ఐ సాయిలు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం ప్రభుత్వాలు కల్పిస్తున్న హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల 30వ తేదీన గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో అందరికీ సమానమైన హక్కులు చట్టాలు కల్పించబడ్డాయి. గుడిలో, బడిలో సామాజిక అసమానతలు లేని కుల వివక్ష ఎక్కడ చూపించరాదన్నారు. కులమత బేధాలు లేకుండా మనుషులందరూ సమానమేనని తెలిపారు. ప్రజలకు హక్కులు, చట్టాల మీద పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎస్సీ, ఎస్టీలకు వచ్చే నిధుల గురించి తెలియజేస్తూ, వాటిని ఉపయోగించుకొని దళిత కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరించా మన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీస్ సిబ్బంది, కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు భూ నిర్వాసితుల బాధలు తెలవలేదా..?

- కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్


నవతెలంగాణ-సిద్దిపేట



అక్రమ కటడాల్లో ఇలు కోల్పోయిన వారికోసం ఎమ్మెల్యే హరీశ్‌రావు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడని, మల్లన్న సాగర్ భూనిర్వాసితుల బాధలు తెలవలేదని, అప్పుడు ఎందుకు కన్నీళ్లు రాలేదని కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ ప్రశ్నించారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా ద్వారా ఒక్క ఇల్లు కూలిపోతే వెయ్యి మందికి లాభం చేకూరుతుందని అన్నారు. అక్రమ కట్టడాలనే తొలగిస్తున్నారని, అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులను ప్రజలు నిలదీయాలని సూచించారు. మల్లన్న సాగర్ నిర్మాణం వద్దని ఆ గ్రామాల ప్రజలు చెప్పినప్పటికీ, అప్పటి కలెక్టర్ రోనాల్డ్ రోస్ పెడచెవిన పెట్టాడని అన్నారు. మల్లన్న సాగర్ నిర్మాణం ఒక నరమేధమని అన్నారు. మల్లారెడ్డి అనే రైతు తన ఇంట్లోనే, తన ఇంటి కట్టెలతోనే చితిని పేర్చుకొని, నిప్పు పెట్టుకుని మరణించాడని, కనకయ్య అనే వ్యక్తి ఇంటిలో ఉన్న వస్తువులను తీసుకోవడానికి వెళ్తే, ఇంటి వద్ద ఉన్న స్తంభాలను కూలుస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తో మరణిస్తే, డీసీఎం గుద్ది మరణించాడని తప్పుదోవ పట్టించారని అన్నారు. తన భూములకు పరిహారం ఇవ్వాలని దేవదాస్ అనే వ్యక్తి ఆర్డిఓ ను కోరగా, నీవు ఆ గ్రామానికి చెందినవాడు కావని అధికారులు చెప్పడంతో, దేవదాస్ ఉరివేసుకొని మరణిస్తే, ఆయన మరణించిన 12 రోజుల తర్వాత ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకుందని, చనిపోతే గాని గుర్తించని ప్రభుత్వం ఆనాడు ఉందన్నారు. విద్యుత్, మంచినీటిని బంద్ చేసి మల్లన్న సాగర్ లో మునిగిపోయిన గ్రామాల ప్రజలను గ్రామాల నుంచి కాలి చేయించారని అన్నారు. ఎవరో నలుగురు అక్రమంగా కట్టుకున్న ఇండ్లను కూల్చితే దొంగ ఏడుస్తున్న నీవు, మీ మామ చెప్పిన పనిని ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని అన్నారు. ట్రైన్ యాక్సిడెంట్, కొండగట్టు బస్సు ప్రమాదం, తెలంగాణ ఉద్యమంలో వీరమరణాలు, మల్లన్న సాగర్ నిర్మాణంలో జరిగిన మరణాలు నీ కళ్ళకు కనబడ లేదా అని ప్రశ్నించారు. ఒక్క దామోదర్ రాజనర్సి ఒహ ధైర్యంతో మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను సందర్శించాడని, సీఎం రేవంత్ రెడ్డి ధర్నా చేశాడని, వాటి మూలంగానే భూ నిర్వాసితులకు కొంత నైన లాభం జరిగిందని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా కల్వకుంట్ల, తన్నీరు కుటుంబాలే బాగుపడ్డాయనీ అన్నారు. త్వరలోనే హరీశ్‌రావు వేసుకున్న ముసుగును తీసివేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమరేశ్వర్ రెడ్డి, రంజిత్, పర్శ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు ఘన సన్మానం


నవతెలంగాణ-బెజ్జంకి



రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కరీంనగర్ జిల్లా కేంద్రంలో పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతుండగా సోమవారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు శాలువ కప్పి ఘన స్వాగతం పలికారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఈ కార్యక మంలో మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ పులి సంతోష్, బోనాల ఐలయ్య, కొంకటి రాములు, అజ్జు యాదవ్ పాల్గొన్నారు.

ప్రేయర్ పవర్ మినిస్ట్రీస్ చర్చి వార్షికోత్సవ మహాసభలు


నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని ప్రేయర్ పవర్ మినిస్ట్రీస్ చర్చి 6వ, వార్షికోత్సవ మహా సభ వేడుకలకు అక్టోబర్ 14, 15, 16, నిర్వహించనున్న వేడుకల కు హజరు కావాలి. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే జిల్లా డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డికి ఆహ్వాన పత్రికను సోమవారం అందజేసినట్లు ప్రేయర్ పవర్ మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ బీ. ఇస్సాక్ తెలిపారు. ఆయన వెంట పాములపర్తి మాజీ ఉపసర్పంచ్ పద్మా నర్సింలు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, పాస్టర్లు రూబేన్, జేమ్స్, అజయ్, ఉన్నారు.

మర్కుక్‌లో ఎఫ్పీసీ 3వ వార్షికోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



కోండపోశమ్మ రైతు ఉత్పత్తి దారుల సంస్థ(ఎఫ్పీసీ)లో చేరి రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎఫ్పీసీ చైర్మెన్ కోండల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో ఎఫ్పీసీ 3వ వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంఘటితమై సమిష్టి వ్యవసాయం చేయాలని సూచించారు. ఏకలవ్య ఫౌండేషన్ ,ఎఫ్పీసీ బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలన్నారు. రైతుల ఆర్థికంగా ఎదుగుదలకు ఎఫ్పీసీ సంస్త కృషిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్మెన్ రామ్మోహన్ రెడ్డి , నాగిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హన్మంత రెడ్డి, సీఈవో రాచమల్ల శ్రీనివాస్, అకౌంటెంట్ స్పందన, కొండపోచమ్మ ఎఫ్పీసీ సిబ్బంది రైతులు, ఉన్నారు.

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన శ్రీనివాస్ రెడ్డి


నవతెలంగాణ-తొగుట



దళితుల సంక్షేమ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతంను కోరారు. సోమవారం ప్రీతంను తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి కార్పొరేషన్ చైర్మెన్ త్వరలోనే దుబ్బాక నియోజక వర్గం లో పర్యటించి దళితుల సంక్షేమం కోసం రుణాలు మంజూరుకు సహకరిస్తా నని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గాంధారి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి ఉన్నారు.


ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోహెడ




మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా పలువురు యువకులు రక్తదానం చేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. పది సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, సీనియర్ నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి, బండ వెంకటస్వామి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడుల్ని అరికట్టాలి



నవతెలంగాణ-దుబ్బాక: న్యాయవాదులపై జరుగు తున్న దాడులను అరికట్టి న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ అమలుపరచాలని 41-ఏ సీఆర్పీసీని వెంటనే రద్దు చేయాలని దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు టీఎస్ బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని కోర్టు ఆవరణలో దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదులుఏజీపీ చీలుకోటి నాగరాజు, చిటుకుల అశోక్, రామవరం భాస్కర్ రెడ్డి, శ్రీరామ్ రామకృష్ణ ప్రభు, జ్ఞానేశ్వర్, చంద్రయ్య, శ్రీనివాస్, సంతోష్ పలువు రున్నారు.

పాలమాకుల యువకునికి ఫస్ట్ రాంక్



నవతెలంగాణ-నంగునూరు ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ 2024 పలితాల్లో పలువురు యువకులు మంచి ర్యాంక్ సాదించారు. ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్ విభాగంలో పాలమాకులకు చెందిన పంగ హరిబ్రహ్మాం 69.5 మార్కులు రావడంతో జిల్లా ఫస్టాంక్ సాదించా డు. జిల్లాకు ఎనమిది పోస్టులు ఉండగా ఎస్సీ కేటగరికి చెందిన హరిబ్రహ్మాం ఓపెన్ కేటగిరిలో ఉద్యోగం సాదించే అవకాశం ఉంది. అలాగే నంగునూరుకు చెందిన సుద్దాల రంజిత్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో జిల్లాలో 8వ ర్యాంక్ సాదించాడు.

రాశి మొక్క జొన్న వారి (3414)తో అధిక దిగుబడులు

● జిల్లా సెల్స్ మేనేజర్ మొహ్మమద్ ముజాహిద్



నవతెలంగాణ-గజ్వేల్

రాశి సీడ్స్ మొక్కజొన్న రకం (3414) తో అధిక దిగుబడులు పొందవచ్చని కంపని సెల్స్ మానేజర్ మొహ్మమద్ ముజాహిద్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం పిడిచెడు గ్రామానికి చెందిన డప్పు నర్సయ్య 'కు చెందిన మొక్క జొన్న చేనులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ రకం, అధిక వర్ష పాతంను తట్టుకొని తెగుళ్ళను, రోగాలను తట్టుకొని ఒక రకం అయిన సైజును కల్గిన మొక్క జొన్నలు రావడం జరుగుతున్నన్నారు. దానితో పాటు బెండు సన్నగా వుండి గింజలు లావుగా ఉంటున్న అన్నారు.. ఓలిపిడి శాతం ఎక్కువగా వుండి మొక్క జొన్నలు నిండుగా రావడం జరిగిందన్నారు. ఈ రకంగా రావడం వల్ల (రాశి 3414) తో అధిక దిగుబడులు వస్తాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడ్చేడ్, భయ్యారం, ఆనంతరావుపల్లె ,హమాధిపూర్ కాల్లురు గ్రామాల రైతులు వచ్చి పంట క్షేత్ర ప్రదర్శన చేశారు. పంటను చూసి ఆ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వారు కూడా ఈ పంటను వేయడానికి మొగ్గు చూపారు ఈ కారక్రమంలో డిస్టిబ్యుటర్ న్యూ జ్యోతి ఫర్టిలైజర్ మార్కెటింగ్ గజ్వేల్, రాశి సీడ్స్ ప్రాజెక్టు ఆఫీసర్ బాలకృష్ణ, శ్రీకాంత్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సతీసమేతంగా తన జన్మదినం సందర్భంగా సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామి సహిత భ్రమరాంబికా దేవి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సతీష్ కుమార్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు సతీష్ కుమార్ ఆయన సతీమణి డాక్టర్ వొడితల షమితకు ఆశీర్వచనం అందజేశారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మల్లికార్జున స్వామిని ప్రార్థించినట్లు సతీష్ కుమార్ తెలిపారు.

దాడి చేసిన నిందితుడి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

● జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-రాయపోల్



రాయపోల్ మండలం వడ్డేపల్లి పిల్డ్ అసిస్టెంట్ బండ్ల స్వామి పై దాడి చెసిన నిందితుడి పై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు ,డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరమ్మత్తులో ఉన్న బర్ల గడ్డికొత మిషన్‌ను స్వామి రూ.17 వేలకు కొనుగోలు చెసి రూ.3 వేలు పెట్టి మరమ్మత్తు చెయించుకున్నందున ఇంకా రూ.2 వేలు చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లింపులో రెండు రోజులు ఆలస్యం కావడంతో స్వామి ఇంట్లో లేని సమయంలో ఇంట్లోకి వెళ్ళి స్వామి కూతురును పక్కకు తోసేసి మిషన్ తీసుకొనిపోతుండగా దారిలో స్వామికి కనిపించడంతో అడ్డుకొని మిషన్ ఎందుకు తీసుకపోతున్నావని నిలదీసిన పాపానికి మిషన్ బెల్టుతో స్వామి పై విచక్షణ రహితంగా చితకబాదరన్నాడు. బాధితుడు స్వామి రాయపోల్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చెసిన ఇప్పటి వరకు కేసు నమోదు చెయకుండా విచారణ పేరుతో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. వెంటనే నిందితుడి పై అట్రాసిటి కేసు ,క్రిమినల్ కేసులు నమోదు చెయాలన్నారు.నిందితులకు బీజేపీ నేతలు వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు.

డాక్టరేట్ పట్టా అందుకున్న గదరాజు చందు

నవతెలంగాణ-చేర్యాల



అమ్మ కష్టం, అన్నల ప్రోద్బలం వెలసి డాక్టర్ రేట్ పట్టా అందుకున్నాడు. చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి గదరాజు చందు గొడ్డు కష్టంజేసినా, గడ్డు కాలం గట్టెక్కలేని పరిస్థితి, రెక్కాడితే గానీ డొక్కాడని బతుకు వారిది, ఎద మాటున వెతలను దాచి, ఎతలకు ఎదురీది, కన్నవారి కష్టాలను తలచుకుంటూ, కడగండ్ల వడగండ్లను తట్టుకొని, కన్న కలలు ఆవిరవుతున్న వేళ తోడపుట్టిన అన్న తోడుగానిలిచాడు. బడిబాట పట్టి అంచెలంచెలుగా ఎదిగి యూనివర్సిటీకి వచ్చి, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేస్తూనే అటు రాజకీయాలను, ఇటు సదువును కొనసాగిస్తూ నిమ్న కులాల జీవన విధానం, వారి సాంస్కృతిక నేపథ్యాలను వెలికి తీయాలనే తపనతో "దొమ్మర కులస్తుల సంస్కృతిక- సాహిత్య పరిశీలన" అనే అంశం పరిశోధనకు ఎంచుకుని కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు గొనానాయక్ మార్గదర్శకత్వంలో పరిశోధన పూర్తిచేసిన సందర్భంగా యూనివర్సిటీ అధికారులు పరిశీలించి, చందు కు డాక్టరేటు అవార్డు ప్రధానం చేశారు. డాక్టరేట్ పొందిన చందును జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు, కుటుంబ సభ్యులు, సాహితీకారులు, మిత్రులు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు అభినందించారు.

హైడ్రా పై బీఆర్ఎస్ అక్కసు తగునా

● అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-అక్కన్నపేట



కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. హైడ్రా పనితీరుపై అధికారంలో ఉన్నప్పుడు ఒకలా అధికారం కోల్పోయాక మరో విధంగా మాట్లాడడం బీఆర్ఎస్ కు తగదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉండగా హైదరాబాదులోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని పలు సందర్భంలో మాట్లాడారని గుర్తు చేశారు. అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటే ఓర్వలేక సీఎం రేవంత్ సర్కార్ పై బురదజల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ తరానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

మల్లన్న ఆలయంలో హుండీల లెక్కింపు

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం ఆలయ ఈవో బాలాజీ శర్మ ఆధ్వర్యంలో హుండీలలోని కానుకలను లెక్కించారు. 76 రోజుల్లో మొత్తం రూ. 63,66,933 నగదు, 51 గ్రాముల బంగారు మిశ్రమం, 5 కిలోల 50 గ్రా వెండి మిశ్రమం, 25 విదేశీ కరెన్సీ నోట్లు, 6 క్వింటాళ్ల బియ్యం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. పరిశీలకులుగా మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రాగ సేవా సమితి మహిళలు కానుకలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఏఈఓ, బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు , సురేందర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రాయపోల్



మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం తీసుకోవాలంటే పేద ప్రజలకు ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఇలాంటి శిబిరాల ద్వారా ఉచితంగా వైద్య సేవలు, మందులు, శాస్త్ర చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. బీపీ, షుగర్, జ్వరం, దమ్ము లాంటి ఇతర వ్యాధులు పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది. శాస్త్ర చికిత్స అవసరమైన వారికి ఆస్పత్రికి రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై దుష్ప్రచారం తగదు

నవతెలంగాణ-దుబ్బాక



చేనేతల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీ రఘునందన్ రావు ఇటీవలే దుబ్బాకలో జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ మేడలో నూలుపోగుల దండను వేయడాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా దుష్ప్రచారం చేయడం తగదని, మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మంత్రిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదుట మాజీ మంత్రులు కేటీఆర్,హరీశ్‌రావుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని దుబ్బాక చేనేత కార్మికులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకకు తొలి శత్రువు హరీశ్‌రావేనని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు బిక్క బాలరాజు,చందు రెడ్డి,పద్మశాలి సమాజం అధ్యక్షులు జిందం గాలయ్య, చేనేత కార్మికులు,ఆలేటి సరోజన,దాసారపు లక్ష్మి,పలువురు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

నవ తెలంగాణ-నిజాం పేట



మండల కేంద్రంలో సోమవారం మొదటి రోజున ఎంగిలి బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు తంగేడు గునుక పువ్వుతో బతుకమ్మ బొడ్డెమ్మలను పేర్చి గ్రామ చావిడి వద్ద మహిళలందరూ కలిసి బతుకమ్మ ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలు చేపట్టి స్థానిక గ్రామ గడిం చెరువులో బతుకమ్మ నిమజ్జనం నిర్వహించారు. మొదటిరోజు బతుకమ్మను పేర్చి ముత్తయిదు పసుపు కుంకుమలతో సాగనంపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మండల గ్రామ ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లహరి రెడ్డి, చీకోటి వినోద, శోభ, వర్ష, వెంకటవ్వ, వాణి, ప్రియాంక, కవిత, సుజిత, రేఖ, లక్ష్మి, వాసవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన 46 దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుంచి మొత్తం 46 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. మండలం వర్గల్‌లోని గ్రామం దూలంపల్లి జి.సుగుణ భర్త రామచందర్ ' నా సొంత మూడు ఎకరాలు భూమి గత ప్రభుత్వంలో కొత్త పాస్ బుక్ లో ఆన్లైన్లో పేరు నమోదు కాలేదు. పాస్ బుక్‌లకు దరఖాస్తు చేసుకుంటే నీ పేరు మీద భూమి లేదని అధికారులు చెబుతున్నారు. పాత రికార్డు ప్రకారం పాత పాస్ బుక్ పానీ, వన్ బి, రికార్డులకు ప్రస్తుతం కబ్జాకు నేనే ఉన్నాను. నా భూమినీ వెంటనే నా పేరు మీద మార్చాలని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నాను'. 2, వైనాల వాణి భర్త బాలయ్య గ్రామం గురన్న పేట, వైనాల కవిత భర్త యాదగిరి గ్రామం గురన్నపేట, వై నాలా లలిత భర్త రమేష్ గ్రామం గురన్నపేట మండలం కొమురవెల్లి నివాసులం మేము నిరుపేద కుటుంబానికి చెందిన వారిని మాకు ప్రభుత్వం నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నాము. 3, బుగ్గ రాజ రాజేశ్వరి రైతు ఉత్పత్తుల దారుల పరస్పర సహాయక సహకార సంఘం(ఎఫ్‌పిఓ) గ్రామం, నారాయణరవుపేట, మండలం, రైతుల ధాన్యం కొనుగోలు కొరకు మా గ్రామంలో కొత్తగా సెంటర్ ఏర్పాటు చేయాలని, సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయగలమని ఖరీఫ్ నుంచి(ఎఫ్ పి ఓ) సొసైటీ కి అవకాశం కల్పించాలని ఆ గ్రామ సొసైటీ చైర్మెన్ బి.ఎల్లారెడ్డి, బి.రాజు రెడ్డి డైరెక్టర్లు పుష్పలత సత్తిరెడ్డి బిక్షపతి శ్రీనివాస్ రెడ్డిలు ప్రజావాణిలో దరఖాస్తు పెట్టి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

-దుబ్బాక ఎస్ఐ గంగరాజు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



నూతన చట్టాల్లో మహిళల రక్షణకు ప్రభుత్వాలు పెద్దపీట వేస్తుందని, ప్రతి ఒక్కరికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలని దుబ్బాక ఎస్ఐ గంగరాజు అన్నారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని చికోడ్ జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలతో పాటు నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అపరిచిత వ్యక్తుల వచ్చే ఫోన్ కాల్స్‌కి రెస్పాండ్ కావొద్దని, సోషల్ మీడియాకు విద్యార్థులు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని సూచించామన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి రాములు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులున్నారు.

రైతుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

● రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట



రైతులు సంఘటితమైతేనే మేలు జరగుతుందని తొగుట రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్ జీడిపల్లి రాంరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం వెంకట్రావుపేటలో నిర్వహించిన రైతు ఉత్పత్తి దారుల మహాసభలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్ల క్రితం రైతుల హితం కోసం ఏకలవ్య ఫౌండేషన్ వారి సహకారంతో ఉత్పత్తిదారుల సంఘంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు తక్కువ ధరలో ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక సంవత్సరంలో రూ.71 లక్షల వ్యాపారం సాధ్యమైందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వ్యవసాయంలో అధునాతన సాంకేతిక విజ్ఞానంను వినియోగించు కోవాలన్నారు. ఇష్టారీతిగా ఎరువులు, పురుగు మందులు వాడితే భవిష్యత్ లో తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయంకు పెద్దపీట వేయాలన్నారు. సంస్థ ద్వారా సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, కూరగాయల ప్రాసెసింగ్ యూనిట్ లతో పాటు డ్రోన్ కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో తీసుకు వస్తామన్నారు. రైతులందరి సహకారంతోనే సంస్థ పని తీరు మెరుగుపడుతుందన్నారు. కొత్త సభ్యత్వాలు పెంచుకోవడంతో పాటు సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించే షాపులో రైతులందరూ ఎరువులు, విత్తనాలు తీసుకోవాలని కోరారు. అంతకు ముందు సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏకలవ్య ప్రతినిధి పరమేష్ ను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో డైరక్టర్లు జీడిపల్లి గోవర్ధన్ రెడ్డి, పాత్కుల బాలయ్య, సుతారి రాములు, బాల్ రెడ్డి, ప్రదీప్, గణేష్, మాజీ రైతు బంధు అధ్యక్షులు బండారు స్వామిగౌడ్, పిట్ల వెంకటయ్య, కొముర య్య సిఈఓ తిరుపతి, అకౌంటెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆర్జేడీ



నవతెలంగాణ- గజ్వేల్

కమిషనరేట్ ఆఫ్ కాలేజీఏట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ నుంచి రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి.ఎస్.ఆర్ రాజేంద్ర సింగ్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ సందర్శించారు. ఈ మేరకు కళాశాల విద్యార్థినులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. కళాశాలలోని సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు విద్య ఎంత అవసరమో తెలియజేస్తూ విద్యార్థినులు అనేక రకాల పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని దానికి కావలసిన స్టడీ మెటీరియల్ ను కళాశాల గ్రంథాలయంలో ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందంతో సమావేశమై కళాశాలలో జరుగుతున్న బోధన, అభ్యసన కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు అంకితభావంతో పనిచేసి విద్యార్థునుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చెయ్యాలని సూచించారు. కళాశాల విద్యా కమిషనర్ దేవసేన ఐఏఎస్ ఆదేశాల మేరకు తనిఖీకి విచ్చేసినట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ మహాలక్ష్మి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ వీరయ్య అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్, యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గంప కృష్ణమూర్తి పుట్టినరోజు సందర్భంగా వైశ్య భవన్ గోశాలలో గో సేవ, నిరాశ్ర యుల ఆశ్రమంలో నిరాశ్రయులకు అన్న ప్రసాద వితరణ చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాద శ్రీనివాస్, యూత్ క్లబ్ అధ్యక్షుడు హరి కిరణ్, కోశాధికారి ఇల్లెందుల నాగేందర్, పీఆర్ఓ, సోమ దుర్గయ్య, వేణు పాల్గొన్నారు.

స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రాయపోల్



స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చికిత్స అందించడం జరిగిందని రాయపోల్ ఎంపీడీవో బాలయ్య వైద్యాధికారి మహారాజ్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రంలో ప్రభుత్వం స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వృద్ధులకు ప్రాథమిక కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉచిత వైద్య శిబిరంలో మధుమేహం, రక్తపోటు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, అజీర్తి, కడుపులో మంట, మలబద్దకం, అర్షమొలలు, దగ్గు, దమ్ము స్త్రీ వ్యాధులు, మూత్ర సంబంధిత వ్యాధులకు, వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని పారిశుద్ధ్య కార్మికులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీవో శ్రీనివాస్, పిహెచ్చి సూపర్వైజర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఆరోగ్య సిబ్బంది మంజు, నీరజ, వెంకటేష్, లింగం, ఏఎన్ఎం మాధవి, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయండి

-గజ్వేల్ మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం

నవతెలంగాణ-గజ్వేల్



పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని గజ్వేల్ మాజీ జెడ్పీటీసీ డాక్టర్ పంగ మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో నాలుగు వేలకు పైగా ఇండ్లను నిర్మించి అందులో కొన్నిటిని పంపిణీ చేశారని తెలిపారు. మిగిలిన రెండువేల ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పేదలకు పంపిణీ చేయాలన్నారు. గజ్వేల్ పట్టణంలో సంగాపూర్ వద్ద 1250 ఇండ్లు సిద్ధంగా ఉన్నాయని ఇందులో మల్లన్న సాగర్ నిర్వాసితులు ప్రస్తుతం నివాసముంటున్నారని వారికి పూర్తిస్థాయి ప్యాకేజీ ఇచ్చి ఆదుకొని గజ్వేల్ లో పేదలకు వాటిని కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తుంది

నవతెలంగాణ-తొగుట



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తుందని మండల ఉపాధ్యక్షులు బెజ్జన బోయిన అనిల్ అన్నారు. సోమవారం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ. 500 గ్యాస్ సిలిండర్ అందిస్తున్న బాండ్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణ మాఫీ, ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్ ఇలా ఒక్కటిగా పతకాలన్నిటిని నెరవేరుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు, వెంకటేశం, రవీందర్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె సంతోష్, షఫీ, సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

గుండెను జాగ్రత్తగా కాపాడుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



గుండెను జాగ్రత్తగా కాపాడుకొని గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో సోమవారం ప్రపంచ హార్ట్ దినోత్సవముపై కార్యక్రమంలో ఉండే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ గుండెకు సంబంధించి గుండెపోటుకు సంబంధించి అనుమానం ఉంటే వెంటనే పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల హృదయ సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ రఫీ, ప్రిన్సిపల్ రమణకుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ శివరామ చారి, వైద్య సిబ్బంది కరుణాకర్, పీఆర్ఓ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

మాటపై నిలబడే తత్త్వము లేని కాంగ్రెస్

-బీఆర్ఎస్ గజ్వేల్ మండల అధ్యక్షులు బెండే మధు



నవతెలంగాణ-గజ్వేల్: కాంగ్రెస్ ప్రభుత్వని మాట పై నిలబడే తత్త్వము లేదని, అధికారంలో ఉన్నది మీరే కాంగ్రెస్ పార్టీయే అన్నది మరచి బీఆర్ఎస్ పార్టీ పైన ప్రజలకోసం ఆహర్నిషలు కృషిచేసే హరీశ్‌రావు పైన అనుచిత వాక్యాలు చేస్తున్నారని బీఆర్ఎస్ గజ్వేల్ మండల అధ్యక్షులు బెండ మధు అన్నారు. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా భవన్ ను ముట్టడిస్తమనే మీరు ముట్టడించంచేది గాంధీభవన్‌ను సెక్రిటెట్‌ను, రేవంత్ రెడ్డి ఇంటిని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె అన్ని చేస్తామని రెట్టింపు పరిహారం ఇస్తామని నమ్మబలికి ముంచేసిందని విమర్శించారు. బాధితులను మోసం చేసినారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తె ఇంకా ఎంతో చేసేదని ముంపు బాధిత లకు తెలుసు అన్నారు. బాధిత కుటుంబాలతో కలసి ఉద్యమించైన సరే ప్రభుత్వం నుంచి రావల్సినవి ఇప్పించి తీరుతామన్నారు. అధికారం లోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చే సత్తలేక బీఆర్ఎస్ పైన విమర్శలు చేస్తున్నారని తెలిపారు.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

నవ తెలంగాణ -దుబ్బాక



రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ పై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడాల వినయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మహిళా మంత్రిని అవమానపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన మాజీ మంత్రి కేటీఆర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే కేటీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గజ్వేల్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి గజ్వేల్ అభివృద్ధి కావలసిన నిధులు చేపట్టి వలసిన పనులను వారు వివరించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కావలసిన నిధులను సమకూర్చామని మంత్రి చెప్పినట్లుగా పేర్కొన్నారు. గజ్వేల్ లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్థానిక నాయకులకు మంత్రి హామీ ఇచ్చారు. సంబంధిత శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి అన్నట్లు తెలిపారు.

పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-చేర్యాల



రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చేర్యాల రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ అయిలయ్య అన్నారు. మండలంలోని పెద్దరాజుపేట గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదర భావంతో మెదళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి టీ. రాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

నవతెలంగాణ-కొండపాక



మండలంలోని దుద్దెడ గ్రామ శివారులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపనకు దుద్దెడ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహు జనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అన్నారు. తన తల్లి పేరు పెట్టుకుని సర్వాయి పాపన్నగా ప్రసిద్ధి చెందారన్నారు. సమాజంలో పాతుకుపోయిన బలమైన ఫ్యూడల్ శక్తుల కోట గోడలను కొల్లగొట్టిన యోధుడు పాపన్న, శత్రువులకు చిక్కకుండా కోటల నిర్మాణం ద్వారా తన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని విస్తరించడం కోసం అహ ర్నిశలు శ్రమించడం అసాధారణ అంశమని అన్నారు. భావితరాలకు పాపన్న సేవలు తెలిసేలా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆరెపల్లి మహదేవ్ గౌడ్,పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు ఆరెపల్లి లింగం గౌడ్, ఆరెపల్లి భాస్కర్ గౌడ్ ,ఆరెపల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ- రాయపోల్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మార్పు తీసుకు వస్తుందని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మైనారిటీ సెల్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఇషాక్ సొంత గూటికి బీఆర్ఎస్ లోకి చేయడం జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. సోమవారం రాయ పోల్ మండల కేంద్రంలో మహమ్మద్ ఇషాక్ కు బీఆర్ఎస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలో వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలు నిలబెట్టుకోకుండా ప్రజలకు అన్యాయం చేస్తున్న విధానం నచ్చక తిరిగి సొంత గూటికి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం రైతులను పేద ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేస్తూ అన్యాయం చేస్తుందని అన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ- జగదేవపూర్



జగదేవపూర్ మండలం లోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు రాజు గౌడ్ తండ్రి బిక్షపతి గౌడ్ కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అలాగే వట్టిపల్లి గ్రామానికి చెందిన తలారి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలియడంతో వెంటనే రాష్ట్ర మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కో అప్షన్ ఏక్బల్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ కవిత, మండల బీఆర్ఎస్ నాయకులు చంద్రం, కనకయ్య, బుద్ధ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ 59వ జన్మదిన వేడుకలను సోమవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్, విద్యార్థి, యూత్, సోషల్ మీడియా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాక్షించారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్వర్, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు లింగాల సాయన్న, ఎడబోయిన తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్, గందే చిరంజీవి, కాయిత రాజేందర్ రెడ్డి, అక్కన్నపేట మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవభారత్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సోమవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరైన మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత, వైస్ చైర్మెన్ అయిలేని అనిత రెడ్డి పాల్గొని స్వయంగా బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో, కోలాటం నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగరవేని రవి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు.

ఆవును రాజ్య మాతగా మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

నవతెలంగాణ-గజ్వేల్



భారతీయ సాంప్రదాయంలో ఆవుకు ఉన్న సంస్కృతిక ప్రాధాన్యతను గుర్తించి ఆవును రాజ్య మాతగా ప్రకటిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆవు అమ్మ లాంటిది. సకల దేవతలు కొలువై ఉంటారన్నారు. వ్యవసాయంలో ఆవు పేడ వాడడం వల్ల ఆహారంలో పోషకాలు అందుతాయని, ఆవులకు ప్రాచీన కాలం నుంచి ఆధ్యాత్మిక, శాస్త్రీయ, సామాజిక, ఆర్థిక, అంశాల్లో ప్రాముఖ్యత ఉందని పేర్కొని, దేశి ఆవులు తగ్గిపోతుండడంపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసి ఈ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి రాష్ట్రం కూడ ఈ తోవలోనే నడవాలన్నారు. ప్రతి హిందువు ఇంట్లో ఓ గోమాత తప్పకుండ ఉండాలన్నారు.

హుస్నాబాద్ లో బహుజన బతుకమ్మ

-జేఏసీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్‌లో అక్టోబర్ 7న బహుజన బతుకమ్మ సంబరాలు నిర్వహించానున్నట్లు జేఏసీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ంలో మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత సమక్షంలో బహుజన బతుకమ్మ సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణం బహుజన బతుకమ్మ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు..ఈ కార్యక్రమానికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకురాలు విమలక్క, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారన్నారు. మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత, కవ్వ లక్ష్మా రెడ్డి, కేడం లింగమూర్తి, బోలిశెట్టి శివయ్య, ఆకుల వెంకన్న, చిత్తరి రవీందర్, అక్కు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.